


# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 26-5-2025 పేజీలు: 12


# విశాఖలో రాకాసి రహదారులు



- ప్రమాదాలకు నిలయంగా విశాఖ నగరం
- ప్రజల ప్రాణాలహరిస్తున్న మృత్యుకుహరాలు
- వరుస రోడ్డు ప్రమాదాలతో హడలెక్కి పోతున్న ప్రజలు
- నిర్లక్ష్యంతో మరికొన్ని ప్రమాదాలు
- ట్రాఫిక్ పోలీసుల ప్లాన్ అట్టర్ ప్లాప్..!
- ట్రాఫిక్ కలెక్షన్స్‌లకే ప్రాధాన్యత ఇస్తున్న అధికారులు
- ప్రమాద నివారణ చర్యలపై సీపీ చోద్యం!

(మేజర్ న్యూస్, విశాఖ క్రైం)

రోడ్డు ప్రమాదాలు విశాఖ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఎటునుంచి ఏ ప్రమాదం ముంచుకు వస్తుందో అని భయంతో వాహన దారులు హడలి పోతున్నారు. ప్రధాన రహదారి కూడళ్ళలో మాత్రమే కాకుండా,సర్వీస్ రోడ్లలో, హైవే మీద ఈ ప్రమాదాలు తరచుగా జరుగుతూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి.అటు పోలీస్ అధికారులు ఇటు ప్రభుత్వ అధికారులు ప్రమాదాల నివారణ కోసం చేపడుతున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదనే చెప్పాలి. దీనికి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదాలనేవి చోటు చేసుకుంటున్నయని అధికారులు చెబుతున్నారు. నగరంలో ఉపాధి, విద్య, వ్యాపారాలు కోసం వేర్వేరు ప్రాంతాల నుంచి చాలామంది ఇక్కడికి వలస వచ్చారు.దీంతో గతంలో కంటే ఇక్కడ జనాభా అధికంగా పెరిగింది. జనాభాతో పాటు వాహనాల సంఖ్య కూడా పెరిగింది.దీనికి తోడు ప్రమాదాలు కూడా అదే సంఖ్యలో పెరిగాయి.ఈ ప్రమాదాలు కూడా రాత్రి వేళలోనే ఎక్కువగా జరుగుతూ ఉండటం విశేషం. జరుగుతున్న ప్రమాదాలలో గాయపడిన వారి కంటే మృతి చెందిన వారు ఎక్కువగా ఉంటున్నారు.ప్రమాదాలకు అటు పోలీసులు ఇటు సంబంధిత అధికారులు వేర్వేరు కారణాలు చెబుతున్నారు. మరోపక్క వాహనదారుల నిర్లక్ష్యం కూడా ఉందనే చెప్పాలి.ట్రాఫిక్ నిబంధనలనేవి ఏవీ పాటించకుండా ఇష్టాను సారంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇటీవల కాలంలో అత్యధికంగా యువత,మహిళ లే మృత్యువాత పడ్డారు!

### నగరంలో ఒకే వారంలో అనేకమంది మృత్యువాత

ఒకే వారం లో నగరంలో అనేకమంది మృత్యువాత పడ్డారు. తగరపువలస కు చెందిన ట్రైనీ డాక్టరు బైక్ పై తండ్రి తో కలసి రైల్వే స్టేషన్ కు వెళ్తూ దారి మధ్య లో సత్యం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ట్రైనీ డాక్టర్ బైక్ అదుపు తప్పడం తో ఇద్దరూ పడిపోయారు దీనితో వెనక నుండి వస్తున్న లారీ ఆమె పై దూసుకుపోవడం తో అక్కడక్కడే మృతి చెందింది. అలాగే తగరపువలస జాతీయ రహదారిపై దివిస్ ఉద్యోగి రోడ్డు దాటుతుండగా అతివేగంగా కారు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడా మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. దీనితో ఈ రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. అతివేగంగా వాహనాలు నగరంలో వెళ్లడం..నిర్ణీత సమయంలో భారీ వాహనాలు రాకపోకలు ఉండడంతో ఈ ప్రమాదాలకు మూల కారణంగా తెలుస్తోంది.సిగ్నేల్స్ వద్ద ట్రాఫిక్ పోలీసులు (తరువాయి 2వ పేజీలో)

## ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు త్వరలో భూమి పూజ: గంటా



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)


విశాఖ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు రామానాయుడు స్టూడియో దగ్గర ప్రభుత్వం కేటాయించిన అయిదెకరాల భూమి లీజు కాలాన్ని ఖరారు చేయాల్సిందిగా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లినట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. తిమ్మాపురంలోని కల్చరల్ సెంటర్ లో కమిటీ సభ్యులతో ఆదివారం సమావేశమైన ఆయన మాట్లాడుతూ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం 2014 - 2019 లో టీడీపీ ప్రభుత్వం భూమిని కేటాయించిందని, లీజు నిమిత్తం రూ. 22 లక్షలు చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే లీజు కాలాన్ని ఆ ఉత్తర్వుల్లో ప్రస్తావించకపోవడంతో జాప్యం చోటు చేసుకుందని వివరించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ అంశాన్ని కనీసం పట్టించుకోలేదన్నారు. సముద్ర తీరాన కేటాయించిన స్థలంలో విశాఖ పేరు, ప్రతిష్టలు ఇనుమడింపజేసేలా అధునాతన కల్చరల్ సెంటర్ నిర్మించాలని సూచించారు. ఇప్పటికే సిద్ధం చేసిన భవనాల డిజైన్లను గంటా శ్రీనివాసరావు (తరువాయి 2వ పేజీలో)

## చంద్రబాబువి డైవర్షన్ పాలిటిక్స్: కెకె రాజు




**విశాఖపట్నం, మే 25, మేజర్ న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థ వాహనాల ద్వారానే నిత్యవసర వస్తువులును సరఫరా చేయాలని ఎం.డి.యు వాహన డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని కోరుతూ ఆదివారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్,ఎల్ఐసి బిల్డింగ్ మీదగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ఎం.డి.యు డ్రైవర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన ర్యాలీ జరిగింది.ఈ నిరసన ర్యాలీలో వైస్సార్సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కె.కె రాజు , మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్,తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ మొల్లి అప్పారావు, సీనియర్ నాయకులు పొల్గొని పార్టీ తరుపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడువి అన్ని కూడా డైవర్సిన్ పాలిటిక్స్ అని ఎవరు మంచి చేసిన ఆయనకు నచ్చదని కనీసం ఆయన మంచి చేయక పోగా పచ్చాతాపం కూడా లేకుండా జగన్ (తరువాయి 2వ పేజీలో)

## ప్రమాదస్థితిలో జలాశయాలు



- అవసాన దశలో స్లూయిస్ గేట్లు
- వరదలు వస్తే ముప్పే
- జలవనరుల శాఖకు నిధుల ఎద్దడి
- బకాయిలు చెల్లించకుండా ముఖం చాటేస్తున్న జీవీఎంసీ

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

విశాఖ ప్రాంతంలో వ్యవసాయ, తాగునీటిని అందిస్తున్న జలాశయాలు నేడు ప్రమాద స్థితికి చేరుకున్నాయి. ఏళ్ల తరబడి ఆయా జలాశయాలకు మరమ్మతులు చేపట్టలేని స్థితిలో జలవనరుల శాఖ ఉంది. దీనికి ఆ శాఖ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులే ప్రధాన కారణం. ఈ శాఖ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదురుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. జలవనరుల శాఖ ఈ స్థితికి దిగజారడానికి గ్రేటర్ విశాఖ (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు త్వరలో భూమి పూజ: గంటా

పరిశీలించారు. కన్వెన్షన్ సెంటర్, ఓపెన్ ఎయిర్ థియేటర్, రూంలు, స్పోర్ట్స్ ఎరీనా, బ్యాంకెట్ హాల్స్, స్విమ్మింగ్ పూల్ వంటి ఆధునిక సౌకర్యాలతో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురావాలని కమిటీ సభ్యులకు సూచించారు. పక్కనే రూ. 172 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించనున్న నేపథ్యంలో ఆ ప్రాంతానికి ఒక ల్యాండ్ మార్క్ గా గుర్తింపు రానుందన్నారు. కల్చరల్ సెంటర్ భవన నమూనా ఆకర్షణీయంగా ఉండేలా డిజైన్ చేయించాలని చెప్పారు. ఫిల్మ్ నగర్ సెంటర్ కు భూ కేటాయింపు అనేది సభ్యుల పదేళ్ల కలగా ఆయన పేర్కొన్నారు. వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్ మాదిరిగా అత్యాధునిక హంగులతో ఫిలిం నగర్ కల్చరల్ సెంటర్ ను నిర్మించాలని పేర్కొన్నారు. దేశంలోని ప్రముఖ క్లబ్ లలో అమలవుతున్న ఉత్తమ నియమావళిని ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ లో అమలు చేయడం ద్వారా మోడల్ క్లబ్ గా తీర్చి దిద్దాలని చెప్పారు. కల్చరల్ సెంటర్ లో నిర్మాణానికి తగినన్ని నిధులు ఉన్నందున, లీజు కాలం నిర్ధారణ తర్వాత భూమి పూజ చేసి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని, టూరిజం అభివృద్ధికి ఊతంగా ఉంటుందని తెలిపారు. అనంతరం కల్చరల్ సెంటర్ లో సౌకర్యాలను గంటా పరిశీలించారు. ఆదాయ వనరులను పెంచుకోవాలని, సభ్యులకు నాణ్యమైన సేవలు అందించాలని కమిటీ సభ్యులకు చెప్పారు. సమావేశంలో అధ్యక్షుడు ఆర్.వి. చంద్రమౌళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి కె. బాలాజీ శివప్రసాద్, సభ్యులు ఎ.ఎల్.ఎన్. రాజు, కంటిపూడి వెంకటేశ్వరరావు, శ్రీధర్ రాజు, జాస్తి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చంద్రబాబువి డైవర్షన్ పాలిటిక్స్: కెకె రాజు

తీసుకువచ్చిన మంచి వ్యవస్థలను రద్దు చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ డిపోల వద్ద లైన్లో గంటల తరబడి నిల్చొని నానా ఇబ్బందులు పడి రేషన్ తీసుకుంటున్న పేదప్రజలకు వైస్సార్సీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఇంటివద్దకే రేషన్ అందించాలని ఉద్దేశంతో ఒక కొత్త వ్యవస్థ రూపొందించి 20వేల కుటుంబాలకు ఉపాధి చేకూరచడంతో పాటు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయటం జరిగింది. ఈ వ్యవస్థ ఎంత సమర్థవంతంగా పని చేసిందంటే మన దేశంలో మిగతా రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అమలు చేయటానికి ముందుకు వస్తున్న సమయంలో ఈ వ్యవస్థ ద్వారా జగన్‌కి మంచి పేరు వస్తుందని కేవలం రాజకీయ కుట్ర కోణంలో ఈ వ్యవస్థను రద్దు చేసారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలు,వాగ్దానాలు నెరవేర్చలేకపోయారూ.. ఈరోజు ప్రజలు కూటమి ప్రభుత్వంను ఆసహించుకుంటున్నారు ఈ రేషన్ వెహికిల్స్ ప్రజల్లో తిరిగితే జగన్ సుపరిపాలన ప్రజకు గుర్తుకు వస్తుంది కాబట్టి జగన్ చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తుండకూడదనే ఒక కుట్రకోణంలో ఈరోజు 20వేలు కుటుంబాలను రోడ్డున పడేసే విదంగా రేషన్ వెహికిల్స్ ఎండీయూను రద్దు చేయడం జరిగింది అన్నారు. ?ఈ వ్యవస్థ రద్దు చేయడం ద్వారా 20వేలు ఎం.డి.యు ఆపరేటర్స్ కుటుంబాలతో పాటు 1కోటి 50లక్షలు లబ్దిదారులు ఇబ్బందులుకు గురువుతారని కాబట్టి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్.బి సతీష్. ఫరూక్,స్వామి,ప్రసన్న,గోపి,జగన్నాథం,ఎం.డి.యు ఆపరేటర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాద స్థితిలో జలశయాలు

నగర పాలక సంస్థ కారణమని స్పష్టంగా తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన రైవాడ, మెహాద్రిగెడ్డ వంటి ముఖ్యమైన జలాశయాల పరిస్థితి ఇప్పుడు తీవ్రంగా దెబ్బతింది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ప్రవాహాన్ని నియంత్రించే స్లూయిస్ గేట్ల పరిస్థితి అధ్వాన్నంగా మారిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే వర్షాకాలంలో నీటి ప్రవాహం వల్ల గేట్లు పూర్తిగా దెబ్బతిని పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అత్యవసర మరమ్మతుల కోసం రాష్ట్రానికి ప్రతిపాదనలు పంపినప్పటికీ, ప్రభుత్వం ముందుగా గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద పెండింగ్‌లో ఉన్న 210.83 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నలభై ఏళ్లకు పైగా వయస్సు కలిగిన రైవాడ, మెహాద్రిగెడ్డ, తాటిపూడి, గంభీరం జలాశయాలు నగరానికి ప్రతిరోజు 48 మిలియన్ గ్యాలన్ల తాగునీటిని అందిస్తున్నాయి. రైవాడ ఒక్కటే 27 ఎం.జి.డి, తాటిపూడి 11 ఎం.జి.డి, మెహాద్రిగెడ్డ 8 ఎంజీడి, గంభీరం 2 ఎన్.జి.డి. నీటిని అందిస్తున్నాయి. జీవీఎంసీ ఈ నీటిని శుద్ధి చేసి పంపిణీ చేస్తూ వినియోగదారుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నా, జలాశయాల నిర్వహణకు అవసరమైన నిధులు విడుదల చేయడంలో తాత్సారం చేస్తోంది. తాటిపూడి ప్రాజెక్టుకు కొంత మేర చెల్లింపులు చేసినా, మిగతా వాటికి ఇవ్వలేకపోయారని అధికారులు వెల్లడించారు. 2023లో కేవలం 1.2 కోట్లు మాత్రమే విడుదల చేయగా, ఇప్పటికీ రైవాడకు 156 కోట్లు, మెహాద్రిగెడ్డకు 49.73 కోట్లు, గంభీరం 4.39 కోట్లు, తాటిపూడి 0.74 కోట్లు జీవీఎంసీ బకాయిలు ఉన్నాయి. ఈ బకాయిల రికవరీ కోసం 2008 నుంచి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు 30కి పైగా రిమైండర్‌లు పంపించగా, గత సంవత్సరం నవంబర్లో కొంత మొత్తాన్ని విడుదల చేశారు. తాజా అభ్యర్థనలో, మెహాద్రిగెడ్డకు అత్యవసరంగా 3.2 కోట్లు మంజూరు చేయాలని జల వనరుల శాఖ అధికారులు అభ్యర్థిస్తూ వస్తున్నారు. ఇటీవల విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు పరిశీలన నిర్వహించి, జీవీఎంసీ బకాయిల నుంచి కొంత నిధులు తక్షణ మరమ్మతుల కోసం కేటాయించాలని సూచించాయి. “ జీవీఎంసీ కి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా స్పందన లేదు. నిధులు వచ్చిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తాం,” అని జల వనరుల శాఖ విశాఖ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ స్వర్ణకుమార్ తెలిపారు. వర్షాలు ప్రారంభమయ్యే దశలో ఉండగా, ప్రధాన రిజర్వాయర్ల రక్షణకు తక్షణ మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు జల వనరుల శాఖ కు బకాయిలు చెల్లించి రిజర్వాయర్లను పటిష్ట పరచకపోతే, వరదల తాకిడికి ఎటువంటి ప్రమాదం జరిగినా జీవీఎంసీ అధికారులదే బాధ్యత వహించవలసి వస్తుంది.

## విశాఖలో రాకాసి రహదారులు

విధులు నిర్వహించకుండా చలానాలు పై దృష్టి సారించడం తో పుర్తిగా విధులను గాలికి వదిలేస్తున్నరు.దీనితో ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయిని ఆరోపణలు వచ్చిపడుతున్నాయి!

### ప్రాణాలు తీస్తున్న అతివేగం..

అతివేగం,ర్యాష్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్‌లతో రెప్పపాటులో రోడ్డు ప్రమాదాలు విశాఖ నగరాన్ని కుదిపేస్తున్నాయి. వాహన చోదకుల ఏమరుపాటు,నిర్లక్ష్యం కాస్తా ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోతున్నాయి. విశాఖలో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదాలకంటే నిర్లక్ష్యంగా జరిగివే అధికంగా ఉండటం అందరిని కలిచివేస్తోంది. దీంతో జరుగుతున్న ప్రమాదాలను తలచుకుంటే ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.

### ఘోర ప్రమాదాలు...!

విశాఖ రహదారుల మీద ఘోర రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలను చూస్తే ఒళ్ళు జలదరించక మానదు.ఆ ప్రమాదం ఘటనలు అంత దారుణంగా ఉంటున్నాయి.జాతీయ రహదారి, సాధారణ రహదారి అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా తరచూ ఈ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. కొందరు ప్రమాదం జరిగిన స్పాట్లోనే చనిపోవడం విచారకరం. కొన్ని ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణమని తెలుస్తుంది..

### నిర్లక్ష్యంతో ప్రమాదాలు..

సెల్‌ఫోన్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం,రోడ్డుకు అనుకుని వాహనాలను పార్కింగ్ చేయడం, రద్దీ ప్రాంతాల్లో కూడా వేగంగా పోవడంతో ద్విచక్ర వాహనాలు ఎక్కువుగా ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలుస్తోంది.వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి.నగరంలో అలాగే నగర శివారు ప్రాంతాలలో కూడా ప్రమాదాల సంఖ్య పెరుగుతూ ఉంది.అలా ప్రమాదాలు వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా జరుగుతున్నట్లు అటు పోలీసులు కూడా తెలియజేస్తున్నారు.అతివేగంతోపాటు, త్రిబుల్ రైడింగ్, ఎదుటి వాహనాలను ఓవర్టేక్ చెయ్యడం లాంటి కారణాలవల్ల ఈ ప్రమాదల సంఖ్య ఎక్కువ పెరుగుతున్నట్లు పోలీసులు తెలియజేస్తున్నారు.

### ఈ వాహనాల వల్లే ప్రమాదాలు..

నగరంలో ద్విచక్ర వాహనాల వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది.ప్రధానంగా ద్విచక్రవాహనాల ప్రమాదాలు మొదటిస్థానంలో నిలిచాయి.రెండు,మూడు స్థానాల్లో నాలుగు చక్రాలు, మూడు చక్రాల(ఆటోలు) వాహనాలు ఉన్నాయి.వీటిలో కారు ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయి.ఇక లారీలు ట్రాలర్లైతే చెప్పనవసరం లేదు. ఈ వాహనాల వల్ల రోడ్లు కూడా పాడవడమే కాకుండా ప్రమాదాలకు కూడా కారణం అవుతున్నాయి. ఇందులో చాలామంది మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలను అతివేగంగా నడుపుతున్న సమయంలో తమ వాహనాన్ని అదుపు చేయడంలో విఫలం కావడం వల్ల ప్రమాదాలకు కారణమవుతున్నారు.

### హడలెత్తిపోతున్న ప్రజలు..

జాతీయ తదితర ప్రధాన రహదారుల్లో తరచూ రోడ్డుప్రమా దాలు సంభవిస్తున్నాయి. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోగా వందలమంది క్షతగాత్రులుగా మిగులుతున్నారు. దీంతో బాధిత కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోంది. చాలామంది రోడ్డుప్రమా దాల్లో గాయపడి నేటికీ వికలాంగులుగా అవస్థలు పడుతున్నారు. దీంతో విశాఖలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు తలచుకుని, రోడ్డెక్కాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు ప్రమాదాలు నియంత్రించే దిశగా సిపి కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.

# అభివృద్ధికి రాజకీయాలతో ముడి పెట్టకూడదు: ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం, మే 25, మేజర్ న్యూస్:** అభివృద్ధికి రాజకీయాలతో ముడి పెట్టరాదని ప్రగతి పనులు రాజకీయాలకు అతీతంగా చేయగలిగి ఉండాలని అప్పుడే ఆ నాయకుని జీవితం సార్ధకత అవుతుందని ఆ కోవకు చెందిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఎ. రహమాన్ ధన్యులని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సి.హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మెయిన్ రోడ్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న క్రాంతి పిక్చర్స్ కన్వెన్షన్ హాల్లో వుడా మాజీ చైర్మన్ డాక్టర్ రహమాన్, షిరీన్ రహమాన్ దంపతుల 75 వసంతాల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ప్రజాసేవ చేయడంలో రహమాన్ తనకు తానే సాటి అనిపించుకున్నారని కొనియాడారు. చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా డాక్టర్ షిరీన్ రహమాన్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి విశేష ప్రజాభిమానాన్ని చూరగొన్నారని ఆ దంపతులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపో యారని అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ సంఘటనలు, దుర్ఘటనల సమ్మేళనమే రాజకీయమని ఈ రెండు సంఘటన వల్ల ఎంతో మంది నాయకులు ఉన్నతమైన పదవులు అలంకరించాలని అన్నారు. రహమాన్ కు ఎమ్మెల్యే టికెట్ రావడం వెనుక తాము పడ్డ శ్రమను పక్కన పెడితే దివంగత ఎన్టీ రామారావు రహమాన్ ను ఈ స్థాయికి తెచ్చారని చెప్పారు. రాజకీయాల్లో డబ్బు సంపాదన ముఖ్యం కాదని నిజాయితీగా పనిచేసినప్పుడే ప్రజల ఆదరణ చూరగొనగలరని ఆ కోపకు చెందిన రహమాన్ దంపతులు నాటి నుండి నేటి వరకు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ఇందుకు నేటి ఆత్మీయ సమ్మేళనమే నిదర్శనమని అన్నారు.

ఉడా మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్. ఎ. రహమాన్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్ని మెట్లు ఎక్కామన్నది ప్రక్కన పెడితే ఎంతవరకు నేతల మనసులకు దగ్గరయ్యామన్నది ముఖ్య మన్నారు. ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి ఉందని పేర్కొన్నారు. చైతన్య స్రవంతి అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇన్ని కార్యక్రమాలు చేపట్టామంటే అది ప్రజల సహకారమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత మాజీ అధ్యక్షులు నార్నె నరసింహారావు, లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి. రమణమూర్తి కూటమి పార్టీల నాయకులు డబ్ల్యూ. భాస్కరరావు, అత్తిలి శంకర్రావు, గొలగాని రవీశ్వరరావు, కృష్ణారెడ్డి, విన్నర్ ఎంటర్ప్రైజెస్ ఎండి ఫర్హాన్,డి. భారతి, అబ్దుల్ చిన్న రహమాన్,మున్నం బాలాజీ,కె. ఎం. రసూల్, బొడ్డేటి అప్పారావు, విజయ, రుకియాభాను, హెూటల్ బుదిల్ పార్క్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు, ముస్లిం ప్రతినిధులు డాక్టర్ రహమాన్ దంపతులను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.




## వేసవి శిక్షణ భాగంగా పిల్లలకు రన్నింగ్ పోటీలు



**అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్:**ఆదివారం శాఖ గ్రంధాలయంలో ఉదయం స్టేషన్ ప్రోగ్రాం లో భాగంగా ఈరోజు వచ్చిన పిల్లలకు రిసోర్స పర్సన్ గావిచ్చేసిన పాడేరు పంచాయతీ సెక్రటరీ పంచదారల గోపి పిల్లలకు రన్నింగ్ పోటీలను నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఈ పిల్లలకు రన్నింగ్ అనేది ఒక వ్యాయామం లాంటిదిప్రతిరోజు కూడా తెల్లవారు అయిదు గంటల సమయంలోన ఇలా రన్నింగ్ చేయడం ఇందుకు సంబంధించిన వ్యాయామలు పది విధాలుగా చేయుడి వలన మన శరీరంలో ఉన్న కండరాలన్నీ బలపడతాయని ఆయన వివరించారు అంతేకాకుండా ఈ చిన్న వయసు నుంచి ఇటువంటిప్రాక్టికల్స్ వ్యాయాములు వినియోగించుకుంటే ముందు తరానికి ఉపయోగపడతాయని ఉద్యోగ ఇంటర్వ్యూ లో ఇటువంటి రన్నింగ్ ప్రాక్టికల్స్ చేయిస్తారు అటువంటి ప్రాక్టికల్ లో సెలెక్ట్ అయినప్పుడే మీకు ఒక భవిష్యత్తు అనేది భావితరానికి పునాది అవుతుంది అని ఆయన అన్నారు స్థానిక లైబ్రేరియన్ మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ 28 నుండి జూన్ ఆరో తారీకు వరకు కూడా ఈవిజ్ఞాన వ్యాస వి శిబిరాలు నిర్వహించడం అవుతున్నది ఆఖరి చివరి రోజుల్లో అనగా తేదీ2-6-2025నుండి4-5-2025 వరకు వ్యాసరచన డ్రాయింగ్ క్విజ్ పోటీలను నిర్వహించబడుతున్నవి కావునఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా పైగా తెలిపినతేదీల్లో పాల్గొన్న అలానే ఈ విజ్ఞాన వేసవిశిబిరంలో చివర తేదీ 6-5-2025 ఉన్నత అధికారులచే బహుమతి కూడా ఇవ్వడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి డి కోటేశ్వరరావు తెలిపారు.

## సినిమా ఆటోగ్రాఫ్ మంత్రిగా ఉన్నప్పుడు నువ్వు ఏం అభివృద్ధి చేశావు: పేర్ని నాని



**అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్:** సినిమా ఆటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పుడు నువ్వు ఏం అభివృద్ధి చేశావ్ పేర్ని నాని..నువ్వు మంత్రి గా ఉన్నప్పుడు. సినీ పెద్దలందరిని బ్లాక్ మెయిల్ చేసి.. ఇండస్ట్రీ నీ నిర్వీర్యం చేసావ్. మీ పదవి కాలం లో వ్యవస్థలను నిర్వీర్యం చేశారు...సినిమా ఇండస్ట్రీ అసోసియేషన్ ద్వారా వస్తే సమస్యలను పరిస్కరిస్తాం అన్నారు పవన్ కల్యాణ్..మా వెన్నెముక సినిమా ఇండస్ట్రీ.. సినిమా పరిశ్రమ అంటే మాకు చాలా అభిమానం..పవన్ కళ్యాణ్ తన వేతనాన్ని పిఠాపురం ప్రజల కోసం ఇచ్చేసారు..మా నాయకుడు సినిమా ఇండస్ట్రీ నుండి వస్తె.. మీ నాయకుడు ఫ్యాక్షన్ ఇండస్ట్రీ నుంచి వచ్చాడు..మీకు నచ్చినట్లు మాటాడితే సహించేదే లేదు.. మీకు గట్టిగా సమాధానం చెప్తాం..వ్యవస్థలను పెంచుకుంటూ పోయే పార్టీ మాది.. వ్యవస్థ లను తుంచు కుంటూ పోయే పార్టీ మీది.. అందుకే చిత్తుగా ఓడి ఇంటికే పరిమితం అయ్యారు. అనే జనసేన పార్టీ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ అన్నారు.

## కూటమి పార్టీల కార్యకర్తలు అసత్య ప్రచారాలు నమ్మవద్దు

### : ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు



**రావికమతం, మే 25, మేజర్‌న్యూస్:** కూటమి పార్టీల చోడవరం నియోజకవర్గ కార్యకర్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న అసత్య ప్రచారాలు నమ్మవద్దని చోడవరం ఎమ్మెల్యే హితవు పలికారు. ఆదివారం ఆయన నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా మూడోసారి ప్రమాణం స్వీకారం చేసిన నాటినుంచి నేటి వరకు నియోజకవర్గ అభివృద్ధి, కనీస సౌకర్యాలు మెరుగుకు సైనికునిలా పనిచేస్తున్నానని తెలిపారు. రహదారులు అభివృద్ధి, కూలిపోయిన వంతెనలు పునర్నిర్మాణానికి, ఆసుపత్రుల అభివృద్ధికి, చోడవరం షుగర్ ఫ్యాక్టరీ కష్టాలు గట్టెక్కించేందుకు. నిత్యం ఆయా శాఖల మంత్రులవద్ద ప్రతిపాదనలు ఉంచుతున్నానని తెలిపారు. ఈ క్రమంలో స్థానిక సమస్యలు తన దృష్టికి తీసుకొచ్చే కూటమి పార్టీ కార్యకర్తలకు తన ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యకర్తలను పట్టించుకోలేదన్న ఆరోపణ అవాస్తవమన్నారు. ఏ సమస్యపై, ఏ పార్టీకి చెందిన కార్యకర్త తన దృష్టికి తీసుకొస్తే పట్టించుకోలేదని, సమాధానం ఇవ్వలేదని బహిరంగంగా నిరూపించాలని ఆయన ఛాలెంజ్ చేశారు.ఇకనైనా నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలకు కూటమి కార్యకర్తలు ఆస్కారం ఇవ్వకూడదని హితవు పలికారు. ఫేక్ ప్రచారాలను ఖండించాలనికూడ ఆయన కోరారు. కూటమి పార్టీల గ్రామస్థాయి కార్యకర్తల నుంచి నియోజకవర్గస్థాయి నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ల నామినేటెడ్ పోస్టు ల చైర్మన్ ల వరకు స్నేహం, సత్సంబంధాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులను అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, మే 25, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్శిటీ స్థాయిలో మొదటి రెండు స్థానాలను సాధిం చిన నర్సీపట్నం అల్లూరి సీతా రామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా ర్థులకు స్పీకర్ చింత కాయల అయ్యన్న పాత్రుడు హృదయ పూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ విజయం ఎంతో గర్వకారణమని ప్రశంసిం చారు. ఈ సందర్భంగా బీకాం చదువుతున్న విద్యార్థి చీమల దుర్గా ప్రసాద్ యూని వర్శిటీ స్థాయిలో మొదటి ర్యాంకు, అనిమిరెడ్డి సత్య హేమలత రెండవ ర్యాంకు సాధించి నట్లు పేర్కొన్నారు. నర్సీపట్నం పేరు విద్యారంగంలో ప్రతిష్టాత్మకంగా నిలిపిన ఈ విద్యార్థులు అందరికీ ఆదర్శంగా నిలుస్తారని స్పీకర్ అన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల నిబద్ధత వల్లనే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు. నందమూరి తారకరామారావు గారి ఆశీస్సులతో నేను నర్సీపట్నానికి తీసుకొచ్చిన ఈ కళాశాల నుండి విద్యారంగంలో ప్రతిభ చూపిన విద్యార్థులు వెలువడుతున్న విషయం ఎంతో . హర్షించదగ్గ విషయమని అన్నారు. ర్యాంకుల్ సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని స్పీకర్ అభినందించారు. నర్సీపట్నం విద్యా ప్రగతికి ఇది ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని విశ్వాసం, ఆనందం వ్యక్తం చేశారు.



## జాతీయస్థాయి వుషు పోటీలకు ఇద్దరు క్రీడాకారుల ఎంపిక



**నర్సీపట్నం, మే 25, మేజర్‌న్యూస్:** తమిళనాడులోని నమ్మకల్ జిల్లాలో జరగనున్న 25వ జాతీయ వుషు టోర్నమెంట్ కు సబ్ జూనియర్ కేటగిరీలో నర్సీపట్నం నింజాస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న పల్లా ప్రణీత్, 30 కిలోల విభాగంలోనూ, శెట్టి శ్రీరామ్ నిహాల్ 35 కిలోల విభాగంలోనూ పాల్గొంటున్నారని కోచ్ వేపాడ ప్రియాంక తెలిపారు. కాగా జాతీయస్థాయి పోటీలకు వెళుతున్న ప్రణీత్, నిహాల్ లను ఏపీ శాసనసభ స్పీకర్ తనయుడు, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## యోగాంధ్ర పేరుతో ప్రజలను మభ్య పెట్టడం సరికాదు



**మునగపాక, మే 25, మేజర్‌న్యూస్:** యోగాంధ్ర పేరు చెప్పి రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి ఆరోపించారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గల డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్లో రెండవ రోజు మహిళా చైతన్య శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అనేక హామీలను ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వ ఆ వాగ్దానాలను తుంగలో తొక్కి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు యోగా ఆంధ్రా వంటి కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కడపలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి పాసవికంగా చంపితే ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూం మంత్రి అనిత స్పందించకపోవడం విచారకరం అన్నారు. రాష్ట్రంలో మహిళల పైన, వృద్ధుల పైన, చిన్నారుల పైన ఇటువంటి ఘటనలు తరచూ వెలుగు చూస్తున్నాయని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. ఇటువంటి అత్యాచారాలు జరగకూడదని రాష్ట్ర ప్రభుత్వాలు నెలరోజుల క్యాంపెయిన్ ఎందుకు చేయకూడదు అని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కావాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఉద్యోగం లేదా ఉపాధి కావాలని,మన రాజ్యాంగంలో పొందుపరచుకున్న సమానత్వాన్ని సాధించేందుకు అడుగులు కదపాలని ఆమెప్రభుత్వానికి హితవు పలికారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం, ప్రధాన కార్యదర్శి డిడి వరలక్ష్మి, ఆర్ లక్ష్మి, వాణి, జి సుభాషిని, సిహెచ్ మంగతాయారు, సత్యవతి, గౌరీ ,సూర్య ప్రభ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంరాజు కాలువ జంగిల్ క్లీనింగ్



**మునగపాక, మే 25, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆదేశాల మేరకు ఆదివారం కృష్ణంరాజు కాలువ జంగిల్ క్లీనింగ్ పనులు ప్రారంభమయ్యాయి. మునగపాక పెద్దమధుమ్ జంక్షన్ నుండి తిమ్మరాజుపేట వరకు జంగిల్ క్లీనింగ్ జరుగుతుందని జనసేన మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం ఈ సందర్భంగా తెలిపారు. రామన్న వర్షాకాలం దృశ్య ముందు జాగ్రత్తగా కాలవల్లో నీరు పారే విధంగా చర్యలు చేపడుతున్నామని, జెసిబి తో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు ఛానల్ అధ్యక్షులు పెంటకోట రాము, వైస్ ప్రెసిడెంట్ పెంటకోట శ్రీరామ్ మూర్తి, డైరెక్టర్ నర్సింగ్ రావు, సూరిశెట్టి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవన శైలితో వ్యాధులకు దూరం



**బొబ్బిలి, మే 25, మేజర్ న్యూస్:** ఆరోగ్య కరమైన జీవన శైలిని అనుసరించటం వల్ల వ్యాధులబారిన పడకుండా ఉండవచ్చుని పురపాలక సంఘ చైర్మన్ శరత్, పట్టణ టి డి పి ఆశ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు లు అన్నారు. ఆదివారం 5వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో రోటరీ క్లబ్, ఎన్ అర్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ పరీక్షలు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పురపాలక సంఘం చైర్మన్ శరత్, రోటరీ ఫౌండేషన్ చైర్ , పట్టణ టి డి పి అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, 5 వ వార్డ్ కౌన్సెల్లర్ హైమవతి లు ప్రారంభించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసన్ మాట్లాడుతూ అంతర్జాతీయ థైరాయిడ్ నివారణ దినోత్సవ నేపథ్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవటానికి ఆహారం ప్రధాన పాత్ర పశిస్తుందని అన్నారు. ప్రోటీన్లు, విటమినులు, ఖనిజాలు అధికంగా ఉండే ఆహారం తీసుకుంటే థైరాయిడ్ దరిచేరదన్నారు. థైరాయిడ్ సమస్య ఉన్నవారు శారీరక బరువును అదుపులో ఉంచుకోవడం చాలా అవసరం అన్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు చికిత్సలు తీసుకోవాలని ఒత్తిడి, ఆందోళనలకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా 5 వ, 6వ వార్డులకు చెందిన 93 మంది కి థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం రోటరీ క్లబ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అధితులను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 31న జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు




**బొబ్బిలి, మే 25: మేజర్ న్యూస్:** ఈనెల 31న శనివారం నాడు బొబ్బిలిలో,బొబ్బిలి టైక్వాండో క్లబ్ ఆధ్వర్యంలో 18వ జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు జిల్లా నిర్వహించబడునని బొబ్బిలి టైక్వాండో క్లబ్ అధ్యక్షులు మరియు బొబ్బిలి ఎమ్మెల్యే అయిన శ్రీ బేబీ నాయున తెలిపారు. ఈ మేరకు ఆదివారం కోటలో పాల్గొన్నారు. ఈ పోటీలకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు 200, మంది సబ్ జూనియర్, జూనియర్ క్యాడియట్, సీనియర్స్ విభాగాలలో క్రీడాకారులు పాల్గొన్నట్లు బొబ్బిలి టైక్వాండో కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 9 10 11 తేదీలలో అనంతపురం జిల్లా, తాడిపత్రి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. ఈ పోటీలు విజయనగరం జిల్లా టైక్వాండో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ చెలికాని వేణుగోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

## నేత్ర వైద్య శిబిరంలో 130 మందికి పరీక్షలు



**నెల్లిమర్ల, మే 25, మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధి జరజాపుపేటలో ఆదివారం నిర్వ హించిన ఉచిత నేత్ర వైద్య శిబి రానికి విశేష స్పందన లభిం చింది. 130 మంది రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. సాధనా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో జరజాపుపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ వైద్యులు రోగులకు నేత్ర పరీక్షలు చేపట్టారు. 55 మందిని క్యాటరాక్ట్ ఆపరేషన్లకు ఎంపిక చేశారు. శిబిరాన్ని నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, గరివిడి ఎంఈవో పోలుబోతు రామారావు, ఉపాధ్యాయులు తాలాడ మహేష్, మద్దిల సత్యనారాయణ, మద్దిల సన్యాసిరావు తదితరులు సందర్శించారు. సాధనా ప్రతినిధులు 0పోలుబోతు దుర్గాప్రసాద్, పసుమర్తి వెంకటరమణ, బెల్లాన వెంకటరావు, తుమ్మ అశోక్ సేవలందించారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు నిర్వహణ



**బొబ్బిలి, మే 25: మేజర్ న్యూస్:** జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వారోత్సవాలు మరియు నందమూరి యువసేన 10 వ వార్షికోత్సవం సందర్భంగా 100 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన బొబ్బిలి నందమూరి యువసేన సభ్యులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొబ్బిలి శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు ఈ యొక్క కార్యక్రమానికి పాల్గొని వారి చేతుల మీదుగా నిరుపేదలకు నిత్యవసర సరుకులు, దుప్పట్లు ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, బీసపు చిన్నారావు, బొట్ట శివ, రాయపు రెడ్డి భాను, నందమూరి యువసేన సభ్యులు పితాని శ్రీనివాసరావు, నక్కాన మాధవ్, లోచర్ల కుమార్, పడాల శ్రీను, సత్యనారాయణ, రమేష్, చంటి,దాము, అప్పు, పాల్గొన్నారు.

## వైసీపీ పీఆర్ విభాగంలో త్వరలో సభ్యుల నియామకం



**నెల్లిమర్ల, మే 25, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ పంచాయతీ రాజ్ విభాగంలో నియోజకవర్గాల వారీగా సభ్యుల నియామకం త్వరలోనే చేపడతామని ఆ విభాగం జిల్లా అధ్యక్షుడు సారిక వైకుంఠం చెప్పారు. సభ్యుల నియామకం విషయమై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఇంచార్జ్ లు, మాజీ ఎమ్మెల్యేలు కోలగట్ల వీరభద్రస్వామి, బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, తలై రాజేష్, శంబంగి తదితరులను కలిసి చర్చించారు. ఆయా నియోజవర్గాల్లో పంచాయతీ రాజ్ విభాగం ద్వారా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. వైకుంఠంతో పాటు మాజీ ఎమ్మెల్యేలను కలిసిన వారిలో నెల్లిమర్ల జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ పి సత్యనారాయణ, వైసీపీ యువజన విభాగం నాయకుడు చనమల్లు తులసి ఉన్నారు.




# లోకేశ్‌కు కీలక బాధ్యతలు అప్పగించాలి



- **మహానాడుకు ఉత్తరాంధ్ర యువత తరలిరావాలని పిలుపు**
- **మీడియా సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి**

**గుర్ల, మే 25: మేజర్ న్యూస్:** యువవతకు ఉజ్వల భవిత అందించగల సమర్దవంతమైన నేత నారా లోకేష్ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ఉత్తరాంద్ర విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో మహానాడులో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం గుర్ల మండలం, పాలవలస గ్రామంలో ఆయన స్వగృహంలో మహానాడు-2025 లో పెద్ద ఎత్తున ఉత్తరాంధ్ర యువత పాల్గొనాలని పిలుపునిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బావి తరాల కోసం, రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళికలో అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ముఖ్యంగా "ప్రతి ఎకరాకు సాగునీరు" " ప్రతి ఇంటికి త్రాగునీరు" అందించాలనే సదుద్దేశంతో చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు గారి లాంటి పరిపాలన అనుభవం ఉన్న సీనియర్ నాయకుల సూచనలు సలహాలతో అనేక క్రొత్త ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి అంకురార్పణ చేస్తున్నారని చెప్పారు. ఇందులో ముఖ్యంగా సుమారు 7 లక్షల ఎకరాలకు సాగునీరు.., 80 లక్షల మందికి త్రాగునీరు అందించే పోలవరం-బనకచర్ల లింకేజ్ ప్రాజెక్ట్ ను ఖర్చుకు వెనకాడకుండా రూ.80,112 కోట్ల తో నిర్మించడానికి పూనుకోవడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు. అదేవిధంగా అనేక కొత్త పరిశ్రమలు, ముఖ్యంగా రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర జిల్లాలో భారీ పరిశ్రమలను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి అవకాశాలను తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలియజేశారు. గత వైకాపా ప్రభుత్వంలో పేద బడుగు బలహీన దళిత వర్గాలకు జరిగిన సామాజిక ఆర్థిక రాజకీయ దోపిడీని అ న్యాయాన్ని కల్లారా చూసిన యువ నాయకుడు నారా లోకేష్ మరొక్కసారి అటువంటి పరాభవాలు అన్యాయాలు జరగకుండా, భవిష్యత్ తరాలను ఏ విధంగా అభివృద్దే ద్యేయంగా వడివడి అడుగులు వేస్తున్నారన్నారు. అటువంటి నారా లోకేష్‌కు రాష్ట్ర ప్రభుత్వంలో మరింత కీలక బాధ్యతలు అప్పగిస్తే ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారడంలో ఎటువంటి సందేహం లేదని తెలిపారు. నారా లోకేష్ నాయకత్వాన్ని మరింత బలపరుస్తూ ఉత్తరాంధ్ర జిల్లాల యువత పెద్ద ఎత్తున మహానాడులో పాల్గొనాలని కోరారు. జనసేన ప్రచార విభాగం ఉమ్మడి విజయనగరం జిల్లా కోఆర్డినేటర్ కోట్ల కృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం బలపడడానికి ప్రధాన కారణం ఏపీలోని కూటమి ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడుస్తోందన్నారు ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వల్లూరి బంగారు నాయడు, మాజీ సర్పంచ్ సుంకరి పైడినాయుడు, గేదెల అప్పలనాయుడు, వల్లూరు భాస్కరరావు, , తాడి భాస్కరరావు, సుంకరి సత్యం, సుంకరి అప్పలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, విద్యార్థి సేన నాయకులు పొట్నూరు సూర్య భాయ్, సుంకరి శ్రీనివాస్ , తాడి నారాయణరావు, జనార్ధన్, గేదెల రోహిత్ నాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత




**నెల్లిమర్ల, మే 25, మేజర్ న్యూస్:** మండలంలోని సతివాడ, కొండవెలగాడ సబ్ స్టేషన్ల పరిధి లోని రామతీర్థం, ఒమ్మి, పారసాం ఫీడర్ల పరిధిలోని పలు గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ విభాగం విజయనగరం టౌన్ డివిజన్ ఈఈ పి త్రినాథరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా లైన్లలో నిర్వహణ పనులు చేపడు తున్న కారణంగా మధుపాడ, పినతరిమి, పెదతరిమి, బొప్పడాం, బుచ్చన్నపేట, వ ల్లూరు, బొడ్డపేట, ఒమ్మి, మల్యాడ, వెంకన్నపాలెం, తంగుడుబిల్లి, బురా డపేట, పారసాం, గెద్దపేట గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరా నిలిచి పోతుందన్నారు. అలాగే గుర్ల మండలంలోని భూపాలపురం, నడుపూరు ఆనందపురం గ్రామాలకు కూడా సరఫరా నిలిపివేస్తామని చెప్పారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిచిపోతుం దని, ఆయాగ్రామాల ప్రజలు గమనించాలని ఈఈ సూచించారు.




## పేద కళాకారులకు గుర్తింపు కార్డు ప్రభుత్వం అందించాలి



**ఆమదాలవలస, మే 25, మేజర్‌న్యూస్:** పేద కళాకారులను, సీనియర్ కళాకారులను ప్రభుత్వం గుర్తించి గుర్తింపు కార్డులను అందజేయాలని కళాకారుల సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఆమదాలవలస లక్ష్మీనగర్ పాఠశాల ఆవరణలో ఆదివారం టేకి త్రినాధరావు అధ్యక్షతన జరిగిన కళాకారుల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కళాకారుల సంక్షేమ సంఘం ఆమదాలవలస నియోజకవర్గానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పేడాడ ధనుంజయరావు, బగాది తేజేశ్వరరావులను ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షునిగా టేకి త్రినాధరావు ఎంపిక కాగా ఉపాధ్యక్షుడిగా బొడ్డేపల్లి జనార్దన్ రావును ఎంపిక చేశారు. కోశాధికారిగా కొంచాడ రామారావు, ఉపాధ్యక్షులుగా ఎన్.చంద్రశేఖర్, దాస్యం లక్ష్మణరావు, జోగారావు, పివిఎన్ మాస్టర్, టి.విశ్వేశ్వరరావు, ఏ.రామాచారి, సంయుక్త కార్యదర్శి మెరుగాపు ఈశ్వరరావు, కార్యదర్శులుగా కే.రాముల నాయుడు, కే.సంజీవరావు, పిడి కుమార్, ఎన్. వాసుదేవరావు, బి.గోవిందరావు, కే.భాస్కరరావు ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఈ. గోవిందరావు ఎల్. విశ్వేశ్వరరావు, కె.తిరుపతమ్మ, బి.గోపాలరావు, రాజులు, దుర్గారావు, ఆదినారాయణ, టి.సూర్యనారాయణ, బి.సత్యనారాయణ ఎంపిక చేశారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం పేద సీనియర్ కళాకారులకు గుర్తింపు కార్డులు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

## శివారు భూములకు సాగునీరు అందడం ఆనందదాయకం



**పలాస, మే 25, మేజర్‌న్యూస్:** రానున్న ఖరీఫ్ సీజన్లో పలాస, వజ్రపుకొత్తూరు మండలాల కు చెందిన శివారు భూములకు సాగునీరు అందడం ఆనందదాయకం అని,స్థానిక తెదేపా నేత,నీటి సంఘం అధ్యక్షుడు గౌనప నిరంజన్,టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు,బడ్డ.నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని చినబడాం నీటి సంఘం ప్రాంతంలో వంశధార కాలువలో పూడికలు తీత పనులను ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అతి తక్కువ సమయంలో వంశధార నీటిని శివారు భూములకు అందించడం జరిగిందని చెప్పారు.ఈ ఏడాది కూడా పూర్తి స్థాయిలో వంశధార నీటిని అందించేందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హయాంలో ఐదేళ్ళలో ఒక్కసారి కూడా వంశధార నీటిని అందించ లేకపోయారని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రతి చేనుకు నీరు ప్రతీ చేతికి పని కల్పిస్తామని చెప్పిన సంకల్పంలో భాగంగా ముందుస్తుగా వంశధార కాలువ పూడికలు తీత పనులను త్వరితగతిన జరుగుతున్నాయని చెప్పారు.కార్యక్రమంలో కొండే నర్సింహులు,దడిలియాల నర్సింహులు, సవర రాంబాబు, సంపతిరావు ధనుంజయ, కోట్ని దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె జబ్బులపై అప్రమత్తంగా ఉండండి




**శ్రీకాకుళం, మే 25, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషి గుండెను పదిల పర్చుకోవాలని, 50 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరు ఏడాదికి ఒకటి రెండుసార్లు గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని మెడికవర్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మల్లా ఫణీంద్ర అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్-102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ ఆధ్వర్యంలో నగరంలోని వాసవీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్యం, అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆరోగ్యంగా కనిపించే మనిషి అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతుంటారని, అందువల్ల పరీక్షలను ఎప్పటికప్పుడు చేయించుకుంటూ జాగ్రత్త వహించాలన్నారు. సాయి డెంటల్ కళాశాల చైర్మన్ డాక్టర్ మధుకర్ విలేకర్ మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు దంత సమస్యలు ఎక్కువగా నమోదవుతున్నాయని, మధ్య వయస్కులు, వృద్ధులు దంత వ్యాధులపై జాగ్రత్త వహించాలన్నారు. వాకర్స్ పూర్వపు గవర్నర్లు కర్రోతు సత్యం, జి.ఇందిరాప్రసాద్, జి. సత్యనారాయణ, పి.ఉమామహేశ్వరరావు, పి.జి. గుప్తా, కె.వి.ఆర్. మూర్తి, వాకర్స్ ప్రతినిధులు ఎస్.జోగినాయుడు, కొంక్యాన వేణుగోపాల్, సుగంధం సంజీవరావు, బసవరాజు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా 200 మందికి ఉచిత రక్త, మధుమేహ పరీక్షలు, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి డాక్టర్ ఫణీంద్ర, డాక్టర్ ఎంవాసు వైద్య పరీక్షలు నిర్వహించగా వైద్య ఆరోగ్య సిబ్బంది పి.చంద్రశేఖర్, టి.నీలవేణి, కె.జానకి సహకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు పొట్నూరు నాగేశ్వరరావు, పంచాది నారాయణమూర్తి, పి. మురళీకృష్ణ, బహదూర్ భాషా, గౌరీశంకర్, ప్రేమ్కుమార్, గేదెల లక్ష్మీ, ఎస్.విజయ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు పట్ల తల్లి తండ్రులు జాగ్రత్తలు వహించాలి



**పలాస, మే 25, మేజర్‌న్యూస్:** పిల్లలు పట్ల వారి తల్లి తండ్రులు జాగ్రత్తలు వహించాలని పలువురు కోరారు.అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా ఆదివారం పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సూచనలు మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రయాణ సమయంలో బస్టాండ్ లో,రైల్వే స్టేషన్ లో, జాతరలో,జనం రద్దీ గా ఉండే ప్రదేశాలలో తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని మగ పిల్లల్ని వెట్టిచాకిరికి,ఆడవాళ్లు ఇతర దేశాల్లో అమ్మి వేస్తున్నారని అందువల్ల వాళ్ళ జీవితం ఛిద్రం అవుతుందని అన్నారు.కనుక ఎవరైనా ఒంటరిగా ఉన్న పిల్లల్ని చూస్తే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు గాని,బాలల సంరక్షణ సంస్థలని లేదా 100,1098 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం ఇవ్వాల్సిందిగా వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బికేఆర్ పట్నాయక్,ఏజీపీ పిండి వెంకట్రావు,బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జిఎం ఎస్ అనిల్ రాజు న్యాయవాదులు లోకేశ్వరరావు,దేవరాజు, ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, కానిస్టేబుల్ బాబురావు, పారా లీగల్ వాలంటరీ సునీల్ కుమార్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

**: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి**



**శ్రీకాకుళం, మే 25, మేజర్‌న్యూస్:** నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాతపట్నం సిగ్మెంట్ లో "సహకార సిగపట్లు"

**- కూటమి పార్టీలలో ఎండమావి గా మారిన సయోధ్య**

**- నియోజకవర్గం లో ఐదు మండలాలకు ఐదు పేర్లు ప్రతిపాదన**

**- కూటమి వాటా ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన జనసేన, బీజేపీలు**



**కొత్తూరు, మే 25, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం లో నామినేటెడ్ పోస్టుల భర్తీ లో కూటమి భాగస్వామ్య పార్టీల్లో ఎవరికీ వారే వ్యవహారిస్తున్నా యన్న విమర్శలు విన్పిస్తున్నాయి. కూటమి పార్టీల మధ్య అవగాహన లేకపోవడం నియోజకవర్గం లో గల ఐదు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుల కు ఐదు పేర్లు ఎంపిక చేస్తూ ప్రభుత్వ ఆమోదం కోసం పంపించినట్లు విశ్వాస నీయ సమాచారం.మెలియాపుట్టి సహకార సొసైటీ చైర్మన్ కు సలాన మోహనరావు, పాతపట్నం కు కేంద్ర మంత్రి బంధువు రవి వర్మ, యల్ యన్ పేట కాగాన మన్మధరావు, హిరమండలం గోళ్ల సింహాచలం , కొత్తూరు కు మాతల గాంధీ పేర్లు ప్రతిపాదిస్తూ ప్రభుత్వ ఆమోదం కోసం పంపించినట్లు పార్టీ వర్గాల సమాచారం. నామినేటెడ్ పోస్టులు భర్తీ లో జనసేన కు ముప్పై శాతం, బీజేపీ కి పది శాతం,తెలుగుదేశం కు యాభై ఐదు శాతం పదవులు పంపకం జరిగేలా కూటమి పార్టీ ళ మధ్య అవగాహన కుదిరింది. నియోజకవర్గం లో ఈ మూడు పార్టీ నేతల మధ్య అవగాహన తో ఐదు మండలాల కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులను ఎంపిక చేయాల్సి ఉంది. ఆలా కాకుండ ఎవరికీ వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహ రించినట్లు తెలిసింది. నియోజకవర్గం లో తమ వాటా ప్రకారం జనసేన పార్టీ నాయకురాలు కొరికాన భవానీ జాబితా ను ప్రభుత్వ ఆమోదం కోసం పంపించి నట్లు "సూర్య" కు తెలియజేసింది. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జి సిరిపురం తెజేశ్వరరావు తమ వాటా ప్రకారం తమకు సొసైటీ కేటాయించాలని పట్టుబడుతున్నారు. కూటమి పార్టీల్లో అవగాహన లేకుండా జాబితా లు పంపించడం వలన ఏ మండలం ఎవరికీ కేటాయిస్తారో తెలియక దేశం అభ్యర్థులు టెంక్షన్ పడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. కొత్తూరు మండలంలో నిర్వాసిత గ్రామాలు మెట్టూరు పరిసర ప్రాంతంలో ఉన్నాయి. తమకు ఈ సారి కోపరేటివ్ సొసైటీ పదవి ఇవ్వాలని పలువురు కోరుతున్నట్లు తెలిసింది.నియోజకవర్గం లోని ఐదు మండలాలు కోపరేటివ్ సొసైటీ అధ్యక్ష పదవులు భార్తీ లో కూటమి భాగస్వామ్య పార్టీలు సిగపట్లు పడుతున్నట్లు తెలిసింది.

## పవన్‌పై తప్పుగా మాట్లాడితే సహించం: ఎమ్మెల్యే సుందరపు




**విశాఖపట్నం, మే 25, మేజర్ న్యూస్:** జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అవాక్కులు, చవాక్కులు పేలితే సహించేది లేదని మాజీ మంత్రి పేర్ని నానికి యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం విశాఖలోని నగర జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా పరిశ్రమ అసోసియేషన్ ద్వారా వస్తే సమస్యలు పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అన్నారని, ఆ విషయాన్ని వక్రీకరించి నాని మాట్లాడటం సమంజసం కాదన్నారు. తమ నాయకున్ని ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే తగిన బుద్ధి చెపుతామన్నారు. అలాగే సినిమా ఆటోగ్రాఫీ మంత్రిగా ఉన్నప్పుడు నాని ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని డిమాండ్ చేశారు. బ్లక్ మెయిల్ చేస్తూ సినీ పరిశ్రమను నాని నిర్వీర్యం చేశారంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం అయిపోయాయని ఆరోపించారు. సినీ పరిశ్రమ అంటే తమకు ఎంతో అభిమానమని, తమ నేత పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ నుంచి వచ్చారని, కానీ జగన్ ప్యాషన్ నుంచి వచ్చారని విమర్శించారు.. తమనేత పవన్ కళ్యాణ్‌కు తన, పర అనే బేదం ఉండదని ఎవరు తప్పుచేసినా సహించరని చెప్పారు.. ఈ సమావేశంలో పలువురు జనేసేన నాయకులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ



**విశాఖపట్నం, మే 25, మేజర్ న్యూస్:** జనసేన పార్టీకి బలం జనసైనికులు అని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 38వ వార్డు లో జనసేన నాయకులు ధనాలకోట శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వంశీ ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తొలి గుర్తింపు కార్డులను ధనాలకోట శ్రీకాంత్ మాధురి దంపతులకు అందజేశారు. అనంతరం ధనాలకోట శ్రీకాంత్ 38వ వార్డులో ప్రత్యేక స్టాల్ ని ఏర్పాటు చేసి, ఇటీవల జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వార్డులోని జనసేన నాయకులతో కలిసి ధనాలకోట శ్రీకాంత్ మాధురి దంపతులు జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి గుర్తింపు కార్డులు నేరుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనాలకోట శ్రీకాంత్ మాట్లాడుతూ జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సుదూర ఆలోచనతో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు జారీ చేశారన్నారు. విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 38వ వార్డులో జనసేన పార్టీ సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి ఐడి కార్డులు ఇస్తున్నామన్నారు. కార్యకర్తల క్షేమమే ధ్యేయంగా తమ అధినేత పవన్ కళ్యాణ్ కార్యకర్తల సంక్షేమానికై గొప్ప కార్యక్రమాన్ని తలపెట్టారని క్రియాశీలక సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబాల్లో ధైర్యం,భరోసా నింపుతున్నారని అన్నారు. నిస్వార్థమైన రాజకీయాలకు పవన్ కళ్యాణ్ ఊపిరి పోస్తున్నారని, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమము రెండు కళ్ళుగా కూటమిపాలన సాగుతుందని ఈ సందర్భంగా ధనాలకోట శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలోజనసేన నాయకులు జెర్రిపోతుల ప్రసాద్, సిహెచ్ శ్రావణి, అనుపోజు అరుణ్, హరికృష్ణ, నాగరాజు, జగదీష్, వాసు, శశికళ తదితరులు పాల్గొన్నారు .

## జర్నలిస్టులు సమాజ ప్రగతి సాధకులు



**విశాఖపట్నం, మే 25, మేజర్ న్యూస్:** జర్నలిస్ట్ లు సమాజ ప్రగతి సాధకులని వారి వల్లే ప్రజా సమస్యలు పరిష్కారంకు పూర్తి స్థాయలో అవకాశం లభిస్తుంది అని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడు కొనియాడారు...వైజాగ్ మీడియా అవార్డ్స్, స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం వి ఎం ఆర్ డి ఎ చిల్డ్రన్స్ ఎరీనాలో 44 మంది జర్నలిస్టుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలను ప్రముఖులు చేతులు మీదుగా అందచేసారు. కార్యక్రమంలో భాగముగా శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల పిల్లలు ఎంతో మంది ఉన్నత విద్యను అభ్య సిస్తున్నారని, వీరంతా భవిష్యత్తు లో అపార మైన ఉపాధి అవకాశాలు అంది పుచ్చు కుంటారన్నారు..గౌరవ అతిధిగా హెూజరైన ఎ యు రిజిస్ట్రార్ ఎన్. ధనుంజయ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు రేపటి భవిష్యత్తు ఆశా కిరణాలు అన్నారు.. అవార్డ్స్, ఉపకారవేతనాల నిర్వాహక కమిటీ చైర్మన్ గంట్ల శ్రీను బాబు, చీఫ్ ఆర్గనైజర్ ఆర్. నాగరాజు పట్నాయక్ లు మాట్లాడుతూ ఎంబీఏ,.. ఎం. బి. బి. ఎస్, ఎం. ఎల్, బి.ఎల్. నర్సింగ్, ఇంజనీరింగ్ చదువుతున్న 33 మందికి,బాస్కెట్ బాల్,ఫుట్ బాల్, టేబుల్ టెన్నిస్, డాన్స్, మ్యూజిక్ వంటి విభాగాల్లో మరో 11 మంది జర్నలిస్టుల పిల్లలకు కలిపి మొత్తం 44 మందికి ఈ ప్రతిభా పురస్కారాలను తమ చేతులు మీదుగా ప్రధానం చేయడం సంతోషం కలిగించిందన్నారు..అదేవిధంగా ఎల్. కె. జి నుంచి ఇంటర్ వరకు, డిగ్రీ కలుపుకొని అత్యధిక మార్కులు సంపాదించిన 126 మంది జర్నలిస్ట్ పిల్లలకు స్కాలర్ షిప్ లు పంపిణీ చేసామన్నారు..ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘ సేవకులు, విద్యాదాతలు కమల్ బెయిడ్, బెహరా భాస్కర్ రావు, స్థిత ప్రజ్ఞ ఫౌండేషన్ చైర్మన్ వైవివి సత్యనారాయణలు మాట్లాడుతూ జర్నలిస్ట్ లు, వారి పిల్లలు కోసం యీ తరహా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయం అన్నారు. విశాఖకు చెందిన డి.హర్ష వర్ధిని, డి. సత్య ప్రసాద్వా,వాసుపల్లి వెంకట్ ల సినీ గీతాలాపన కార్యక్రమాలు అద్భుతం అని గంట్ల శ్రీనుబాబు నాగరాజ్ పట్నాయక్ పేర్కొన్నారు..అదేవిధంగా ఆకర్షనీయమైన బహుమతులతో లక్కీ డిప్ నిర్వహించడం జరిగింది..జర్నలిస్టుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. సుమారు 550 మంది జర్నలిస్ట్ లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.. వీరందరికి అల్పాహారం నుంచి రకరకాల శీతల పానీయాలు, కమ్మని విందు భోజనం ఏర్పాటు చేసారు... జర్నలిస్ట్ లు, వారి పిల్లలు ఉల్లాసం గా గడిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, మే 25, మేజర్ న్యూస్:** గేదెలు అనుపాలెం గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో విశాఖ ఎంపీ శ్రీ భరత్ ఆదివారం పాల్గొన్నారు గేదలవానిపాలెం గ్రామంలో సీసీ రోడ్లు, బ్రిడ్జి, నీళ్ల కొళాయిలు కొరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వాటిని రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జి, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కలిసికట్టుగా పని చేస్తూ ముందుకు వెళుతుందని అన్నారు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఎస్ కోడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నామని దీనికి సహకరిస్తున్న ఎంపీ శ్రీ భరత్ కి కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు కి ఆమె నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విశాఖపట్నం, మే 11, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలోను, అన్ని జోనల్ కార్యాల యాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక వి భాగం, మొక్కల విభాగం, రెవి న్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియ పరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్ తెలియచేశారు.

## సేంద్రియ మామిడి పళ్ల మేళాకు మంచి స్పందన



**విశాఖపట్నం, మే 25, మేజర్ న్యూస్:** ఈ నెల 24, 25 తేదీ లలొ రెండో పర్యాయం నిర్వహించిన సేంద్రియ మామిడి పండ్ల మేళా విజయవంతమైంది. విశాఖపట్నం విశాలాక్షి నగర్ లోని బివికె కళాశాలలో నిర్వహించనున్నట్టు గో ఆధారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం నిర్వహించిన మేళాను విశేషంగా ఆదరించిన విశాఖ వాసులకు సంఘం కార్యదర్శి చవ్వాకుల అశోక్ ధన్యవాదాలు తెలిపారు. రెండు విడతలుగా నిర్వహించిన ఈ మేళ ఆదివారం రాత్రి ముగిసింది. ఈ మేళా నగరవాసులు, అరుదైన మామిడి రకాలను సేంద్రీయ పద్ధతుల్లో పండించి తీసుకువచ్చిన రైతుల సహకారంతో విజయవంతం అయ్యిందని పేర్కొన్నారు. ఇంత జయప్రదంగా ఆరోగ్యకరమైన మామిడి పండ్ల మేళాకు సహకారం అందించిన వారిందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అరుదైన మామిడి రకాలు ఈ మేళా ద్వారా నగరవాసులకు పరిచయమయ్యాయని, ఇవన్నీ రసాయనాలు లేకుండా సేంద్రియంగా పండించినవని తెలిపారు. మన దేశంలో అనేక రకాల దేశీయ మామిడి కాయలు ఉన్నాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని విశాఖ వాసులు వాటిని బాగా ఆదరిస్తున్నారని మేళాలో పలు రకాల మామిడిపళ్ళను అందించిన సేంద్రియ రైతు పేరి రామకృష్ణమూర్తి పేర్కొన్నారు. పంచదార కలిశాలు, పండూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో విశాఖపట్నం కొనుగోలు చేసి రుచి చూశారని తెలిపారు. విశాఖవాసులు అందించిన సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేంద్రీయ పంటలను ఈ రకమైన సంతల ద్వారా విశాఖ వాసుల ముందు ఉంచుతామని నిర్వాహకులు తెలిపారు.

## వామపక్షాల కబంధహస్తాల నుంచి
## ఉక్కు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు బయటపడండి



**గాజువాక, మే 25, మే 25, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు లో జరుగుతున్న ఉద్యమాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు ఇస్తున్న ప్యాకేజీకి ఆశపడి కూటమి ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల పైన విషం చిమ్మాలని ప్రయత్నిస్తున్న వామపక్ష కార్మిక సంఘాలు, పార్టీల కబంధహస్తాల నుంచి బయటపడా లని కూటమి నాయకులు హితవు పలికారు. ఇప్పుడిప్పుడే పూర్వ వైభవం వైపు అడుగులు వేస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకోవాలని భారతీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ కర్ణం రెడ్డి నర్సింగ రావు, గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, రాష్ట్ర జనసేన నాయకులు గంధం వెంకట్రావు మాట్లాడారు. ఆదివారం స్టీల్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి ఆధ్వర్యంలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ అదానికి పోర్టును అమ్మి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరించి, ఉక్కు భూములను కొట్టేయాలని ప్రయత్నించిన పార్టీకి వామపక్ష నాయకులు వత్తాసు పలకడం తగదన్నారు. స్టీల్ ప్లాంట్ పూర్వవైభవానికి 15 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీ కేటాయించడమే కాకుండా గర్భాం, సారిపల్లి మైన్స్ కేటాయించి నూటికి నూరు శాతం విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించాలని ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వంపై చిల్లర ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు శ్రీ భరత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సంపూర్ణమైన న్యాయం జరుగుతుందని అన్నారు. వామపక్ష కార్మిక సంఘాల నాయకులు కార్మికుల నుంచి విశ్వాసాన్ని కోల్పోయి ఉన్నారని అన్నారు. గడిచిన ఐదు రోజుల సమ్మెలో ప్లాంట్ పూర్వ వైభవం కోసం తొమ్మిది వేల పైచిలుకు కార్మికులు సమ్మెకు వ్యతిరేకంగా ఉన్నారని మిగిలిన వారు కూడా ఉత్పత్తి ఉత్పాదికత లో పాల్గొని భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్ బాబు, ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పంచదార్ల ఉగ్రం, స్టీల్ టి ఎన్ టి యు సి నాయకులు కొల్లి శివ నాగేశ్వరరావు, వి ఎస్ పి ఈ యు యూనియన్ ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల శ్రీనివాస్ నాయుడు, జే ఎం ఎస్ యూనియన్ నాయకులు వరసాల బాలకృష్ణ, బి ఎం ఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రమణ, భారతీయ జనతా పార్టీ నాయకులు గూటూరు శంకర్రావు ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ నూతన భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్



**పెదగంట్యాడ, మే 25, మే 25, మేజర్‌న్యూస్:** పెద గంట్యాడ మండలం లోని ఇస్లాంపేట ప్రాంతంలో నిర్మించిన బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం ఉదయం అధికారికంగా ప్రారంభించారు. ఈ హాస్టల్ భవనాన్ని సీఈఆర్ (Corporate Environmental Responsibility) నిధులు ద్వారా నిర్మించగా, దీనికి అర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తన సహాయాన్ని అందించింది. రూ. 97 లక్షలతో నిర్మించిన ఈ హాస్టల్ నిర్మాణం స్థానిక బీసీ విద్యార్థులకు సురక్షిత, అనుకూల వసతి ఏర్పాటుగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో విద్యార్థుల ఉన్నత విద్యకు సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థల సిఎఆర్ (CER) నిధుల వినియోగంతో సామాజిక అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు జరుగుతుండటం శుభపరిణామమని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఎం.రవీంద్రనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వైజాగ్ స్టీల్ అసెట్, డి ఎస్ వర్మ ఇతర సంస్థ ప్రతినిధులు, బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, వసతి గృహ సంక్షేమ అధికారులు , గ్రామస్థాయిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ



**గాజువాక, మే 25, మే 25, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధి కణితి కాళింగ వీధి గాంధీ బొమ్మ జంక్షన్ లో 87వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇల్లపు రాము ఆర్థిక సహాయంతో ప్రగడ వేణుబాబు ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గాజువాక వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, గాజువాక మొదట శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు. అనంతరం గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యాదీవెన రూపంలో ప్రతి విద్యార్థికి 15000రూ వేసి ఆర్థికంగా ఆదుకున్నారని, అంతేకాకుండా ప్రతి పేదవాడికి మంచి జరిగిందని, ప్రతి పథకంలో ప్రజల సొమ్ము ప్రజలకు చేరే విధంగా అనునిత్యం ప్రజాపాలనందించారని కొనియాడారు.. అనంతరం చింతలపూడి వెంకట రామయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అవ్వ తాతలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి నెల 1వ తేదీన వాలంటరీ వ్యవస్థ ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము అందజేసేవారు అని కానీ ఇప్పుడు అవ్వతాతలు పింఛన్లు తీసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడున్న అధికారి పార్టీ పింఛన్ సొమ్ములు అందజేయడంలో పూర్తిస్థాయిలో విఫలం అయిందని అన్నారు. 87వ వార్డు సీనియర్ నాయకులు ఇల్లపు రాము మాట్లాడుతూ మీ అందరి ఆదరణలు నా పై ఉండాలని మీ ఆశీస్సులు ఉంటే పార్టీ కోసం అనునిత్యం కష్టపడుతూ మరెన్నో కార్యక్రమాలు చేస్తానని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య కలిసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేసే ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన ఇల్లపు రాముకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, మార్పు శేషు, బొడ్డ గోవింద్, కర్రీ నాగేశ్వరరావు, గుంట్ల శ్రీను, ఎస్ పాపారావు, మోది నాయుడు, కే. పరిపల్లి, బడగల రాము,మల్ల సూరిబాబు, వాండ్రాసి సన్యాసిరావు,దొడ్డి కనకరాజు, బుల్లెట్ రమణ, డబ్బాల సత్తిబాబు, మార్పు గోవిందా, దాసరి అప్పడు, కర్రీ నాగేశ్వరరావు, ప్రగడ రాము,గాలి నూకరాజు, మింది రాజు,బొడ్డ తాతరావు, జేరిపోతుల ఆదినారాయణ, సేనపతి అప్పారావు, కారణం లక్ష్మి, బుగిడి రామలక్ష్మి, కానమహాలక్ష్మి, మహిళలు,ంకార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయుడు డిగ్రీ కాలేజ్
## మొదటి బ్యాచ్ విద్యార్థులు అపూర్వ కలయిక




**భీమునిపట్నం, మే 25, మేజర్‌న్యూస్:** తగరపువలస నాయుడు డిగ్రీ కాలేజ్ మొదటి బ్యాచ్ 2013 బి2016 డిగ్రీ విద్యార్థులు కాలేజీలో అపూర్వ కలయిక వారిలో ఆనందం తెచ్చింది. తగరపువలసలో కాలేజీ ప్రారంభమైన మొదటి బ్యాచ్ స్థానిక కళ్యాణ మండపంలో ఆదివారం కలిసారు. ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థులు ఒక చోట కలిసి చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. పూర్వ విద్యార్థులు వి.భారతి, డి.రాజ్యలక్ష్మి, ఎస్ .శ్రావణి, మహేష్ రామిరెడ్డి వెంకటేష్ కిరణ్, శివ ఆధ్వర్యంలో విద్యార్థులు నాయుడు కాలేజ్ చైర్మన్ తోమురోతు పైడినాయుడు, ఉపాధ్యాయులు త్రిమూర్తులను సత్కరించారు. చదివిన కాలేజీలో అనుభవాలను జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

## తెలంగాణ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన లెంక సాయి



**ఆనందపురం, మే 25, మేజర్‌న్యూస్:** అనంతపురం మండలం గుమ్మడివానిపాలెం చెందిన లెంక ఈశ్వరరావు నాగమణి దంపతుల కుమారుడు విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదివి తెలంగాణలో ఈసెట్ కెమికల్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించారు ప్రభుత్వ కళాశాలలో చదివి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పట్ల తల్లిదండ్రులు ఈశ్వరరావు నాగమణి సంతోషానికి అవధులు లేవు సాయిని తోటి స్నేహితులు బంధువులు అభినందించారు.

## దువ్వాడ రైల్వే స్టేషన్లో స్వచ్ఛభారత్- అవగాహన ర్యాలీ



**దువ్వాడ,గాజువాక, మే 25, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆదివారం దువ్వాడ రైల్వే స్టేషన్ లోనే ప్లాట్ఫారం నెంబర్ 4పై స్వచ్ఛభారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జెడ్ ఆర్ సి సి సభ్యుడు కంచుమర్తి ఈశ్వర్ సారథ్యంలో జరిగిన ఈ ర్యాలీని 88 వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. ప్రశాంతి, తిరుమల ఎక్స్ప్రెస్ రైళ్ల ప్రయాణికులకు అవగాహన కలిగించేలా ర్యాలీ, ప్రచారం నిర్వహించారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి జాషువా, బి కామేశ్వరరావు, ఆర్ రవి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కేవీ సుబ్బరాజు, పి కే యం లక్ష్మి మానవ వనరుల సంఘము నుంచి డి విజయ, దువ్వాడ రైల్వే నుంచి ఎమ్మెస్ రావు, పల్లవి, రవి, సుజాత ఆర్పీఎఫ్ సిబ్బంది, విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు, స్పందన చేయూత ఫౌండేషన్, మానవ వికాస వేదిక, మానవత, సాయి సేవా సమితి సుందర మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భువనేశ్వర్- బెంగళూరు ప్రశాంతి ఎక్స్ప్రెస్ ప్రయాణికులకు 250 మంచినీటి బాటిల్లు పంపిణీ చేశారు.

## సమస్యలను ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా నమోదు చేసుకోవచ్చు

**: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**




**అనకాపల్లి ప్రతినిధి, మే 25, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక సంబంధించి ఫిర్యాదులను నేరుగా గానీ, టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి ఫిర్యాదుల నమోదు చేయించుకోవచ్చని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన స్థితిని తెలుసుకు నేందుకు మరియు సమాచారం తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. నేడు సోమవారం యధావిధిగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మరియు అనకాపల్లి, నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయలలో, అన్ని మండలాల్లోను, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కొనసాగుతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## కడప మహానాడుకు తరలిరండి: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 25, మేజర్ న్యూస్:** ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో తెలుగు దేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "మహానాడు"కు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ, మే 27,28 తేదీలలో పార్టీ కార్యకలాపాలు ప్రభుత్వం పనితీరు తదితర అంశాలపై చర్చ జరుగుతుందని, మే 29న సుమారు 5 లక్షల మంది శ్రేణులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని అన్నారు. మహానాడులో పాల్గొనే వారందరికీ ఆహారం,వసతి ఏర్పాటు చేశారని తెలిపారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జీలు మహానాడులో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు పిజే ఆర్ఎస్‌కు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**సీతంపేట, మే 25, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలు ప్రజావేదిక కార్యక్రమానికి సోమవారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ హాజరు కానున్నారు. గిరిజనులు తమ సమస్యలు విన్నవించేందుకు ఐటీడీఏ కు రావాలని ఐటీడీ ఏ వర్గాలు తెలిపాయి. పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొనున్నారు.

## ఒక గిరిజన మహిళా అధికారి రమా జ్యోతి ఇన్‌ఛార్జ్ డీఈఓగా పనికిరారా?: రంజిత్‌కుమార్



**గుమ్మలక్ష్మీపురం, మే 25, మేజర్ న్యూస్:** గిరిజన మహిళా అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారి ఇన్ ఛార్జ్ డి ఈ ఓ గా పనికి రారా? అని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం గుమ్మ లక్ష్మి పురం లో ఒక ప్రకటన విడుదల చేసారు. పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డి ఈ ఓ నియామకం జరిగే వరకు రామజ్యోతి ను ఇన్ ఛార్జ్ డి ఈ ఓ గా నియమించాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు.

## వర్షానికి కూలిన ఇల్లు



**గుమ్మలక్ష్మీ పురం, మే 25, మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు గుమ్మలక్ష్మీపురం మండలం, కే.శివడ గ్రామంలో ఎం.కస్తూరికి చెందిన ఇల్లు పూర్తిగా కూలిపోయింది. అయితే ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు. సంబంధిత మండల రెవెన్యూ అధికారులు పరిశీలించి తాము నష్టపోయిన ఇంటికి నష్టపరిహారం ఇప్పించవలసిందిగా కోరుతున్నారు.

## దళితులపై దాడి హేయమైన చర్య

**నెల్లిమర్ల, మే 25, మేజర్ న్యూస్:** అనకాపల్లి జిల్లా దొంకాడలో సెల్ ఫోన్ దొంగతనం నెపంతో దళితులపై దాడిచేయడం తగదని జైబీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు టొంపల నరసయ్య, ప్రధాన కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు అన్నారు. నెల్లిమర్లలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. నక్కపల్లి మండలం దొంకాడకు ఒక వివాహ కార్యక్రమానికి లైటింగ్ పనిపై వెళ్లిన 8 మంది యువకులు సెల్ ఫోన్ చోరీ చేశారని దాడిచేసి, కులం పేరుతో దూషించడం హేయమైన చర్యని అన్నారు. బాధితులు ప్రాణభయంతో నక్కపల్లి పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసినా సరైన న్యాయం జరగలేదని చెప్పారు. దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకుండా పోలీసులు తూతూ మంత్రంగా కేసు నమోదు చేసు చేతులు దులుపుకున్నారని విమర్శించారు. హోంమంత్రి ఇలాఖలో ఇలా జరగడం బాధాకరమని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నుంచి దళితులపై దాడులు అధికమయ్యాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు.




# తోటపల్లి ఎడమ కాలువ సమస్య పరిష్కరించాలి

### 28న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని దాసు పిలుపు



**పాలకొండ, మే 25, మేజర్ న్యూస్:** మండలంలో పలు గ్రామాలకు సాగునీరు అందించాలి కోరుతూ మే 28 వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు పిలుపినిచ్చారు. ఆదివారం పాలకొండ మండలంలో పలు గ్రామాలు పర్యటన సందర్భంగా రుద్ర పేట గ్రామంలో జరిగిన రైతు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు లక్ష ఎనభై వేల ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందించాల్సి ఉండగా ,80000 ,ఎకరాలకి సాగునీరు అందడం లేదు. పాలకొండ మండలంలో 7 ,8 వ బ్రాంచ్ సుమారు 33 గ్రామాలకు ఆయకట్ట రైతులకు కొన్ని సంవత్సరాల నుంచి సాగునీరు అందడం లేదు. అనేక సందర్భాలలో రైతులు విన్నవించుకున్నప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదు .డిసెంబర్ నుంచి పనులు ప్రారంభించి ఇప్పటికే పని పూర్తి చేస్తే జూన్ నెలకి సాగునీరు అందించవచ్చు . ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు .తోటపల్లి ప్రాజెక్టు పూర్తి అవ్వాలంటే 590 కోట్లు అవసరమని ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ, ప్రభుత్వం 47 కోట్లు మాత్రమే బడ్జెట్లో కేటాయించింది .ఉద్యోగులు మెయింటెనెన్స్ కి మాత్రమే డబ్బులు సరిపోతాయి కావున తోటపల్లి కాలువ పనులు ప్రారంభించే పరిస్థితి కనిపించడం లేదు. రైతంగం ఆందోళన చెందుతున్నారని ఈనెల 6వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయానికి తోటపల్లి ఎడమ కాలువ ఆయికట్టు రైతులు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అయినా అధికార యంత్రంలో చలనం రాలేదని ఈనెల 18వ తేదీన తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టు రైతులు విస్తృత సమావేశంలో ఈనెల 28వ తేదీ దుర్గడి సెంటర్ నుంచి ప్రదర్శన ఆర్డీవో కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని నిర్ణయం మేరకు ఆయకట్టు గ్రామాలను పర్యటించడం సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మే 28 వ తేదీ లోపు ప్రాజెక్టు పనులు పూర్తి చేయుటకు నిర్దిష్ట ప్రతిపాదనలు ప్రకటించాలని డిమాండ్ చేశారు ,తోటపల్లి కాలువ సమస్య పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మే 28 వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని ,మే 28 వతేదీ ఉదయం 10 గంటలకు పాలకొండ దుర్గగుడి సెంటర్ కు రైతులందరూ హాజరుకావాలని కోరారు. ఖండాపు ప్రసాదరావు, కడగల చిట్టిబాబు, బొత్స తవిటి నాయుడు ,ఎన్ మన్మధరావు, పి అప్పలనాయుడు ,కడగల జనార్దన్ రావు, పి శోభన్ బాబు ,మరియు మహిళా రైతులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

# పేదల పాలిటి పెన్నిధి సీఎం చంద్రబాబు: ఎంపీ శ్రీ భరత్



**లక్కవరపుకోట, మే 25, మేజర్ న్యూస్:** – పేదల పాలిట పెన్నిధి, గా పేదలకు అండగా ఉండేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాత్రమే విశాఖ ఎంపీ మోత్కుపల్లి శ్రీ భరత్ అన్నారు ఆదివారం ఎల్ కోట విచ్చేసిన ఆయన లలిత కుమారి ఇంటి ఆవరణలో గల పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాళ్లకు నిస్సాయిలకు సీఎం సహాయనిది ద్వారా సీఎం చంద్రబాబు అండగా ఉంటూ వారికి సకాలంలో చికిత్స చేసుకొని తిరిగి వారి జీవితాన్ని కొంసాగించేందుకు తోడుగా నిలుస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలోఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పాల్గొనగగా మొత్తం . 11 మందికి గాను 7,17,005/- (ఏడు లక్షల పదిహేడు వేల ఐదు రూపాయలు) .చెక్కులు అందజేశారు షయానిది ద్వారా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ఎమ్మెల్యే లలిత కుమారి ధన్యవాదాలు తెలియజేశారు. పేదలకు ఆదుకో వడంలో గాని,అండగా ఉండటంలో గానీ కూటమి ప్రభుత్వం,ఆలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాణి మరియు ఐదు మండలాల కూటమి పార్టీల ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సూపథ జ్ఞాన యాజ్ఞ తరగతులు



**లక్కవరపుకోట, మే 25, మేజర్ న్యూస్:**మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో గత 21 రోజులుగా సుపద ఆశ్రమము అలాగే జగద్గురు పీఠం విజయనగరం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణా తరగతులు ఆదివారంతో ఘనంగా ముగిసాయి ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొని వివిధ అంశాల్లో శిక్షణ పొందిన విద్యార్థుల మధ్య వారు నేర్చుకున్న జ్ఞానంపై వివిధ పోటీలు నిర్వహించగా గెలుపొందిన విద్యార్థుల కి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనాథ్ పెదబాబు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అలాగే అక్కజొస్యుల ప్రకానం ల చేతులు మీదగా బహు మతులు అందజేశారు ఈ సందర్భంగా సుపద ఆశ్రమ నిర్వాహకులు శ్రీహరి శర్మ మాట్లాడుతూ సుపద ఆశ్రమం ఆచార్య యుఏఎన్ రాజు మాస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి ఇప్పటికి 22 సంవత్సరాలు కావస్తుంద న్నారు ఇన్నేళ్లలో భారతీయ సంస్కృతి సంప్రదాయ రక్షణ కు తెలుగు భాషాభివృద్ధి కి కృషి చేయడం జరిగింది అన్నారు ఈ వేసవి శిక్షణ లో ప్రతిరోజు సుమారు 110 మంది విద్యార్థులు భాగవత, సుమతి, వేమన శతక పద్యాలు, ప్రార్థనా శ్లోకములు, సరస్వతి, హయగ్రీవ స్తోత్రములు, యోగాసనములు, శ్రీమద్రామాయణంలోని కిష్కింద, సుందరకాండలు, తెలుగు నేర్చుకుందాం, లలిత కళలు(పూలమాలలు, తోరణాలు కట్టుట) మొదలగు అంశాలలో తర్ఫీదు పొందారు అని ఈ వేసవి శిక్షణా తరగతుల్లో విద్యార్థులు నేర్చుకున్న అనేక విషయాలు ద్వారా వారిలో నైతికత పెరిగి ధర్మ మార్గంలో జీవించేందుకు వారికి ఎంతో కొంత భవిష్యత్తు బాటలో ఉపయోగపడతాయి అన్న ఆశాభవాన్ని శ్రీహరి శర్మ వ్యక్తం చేశారు కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు సర్వశ్రీ జి. వెంకటరావు, పి. సతీష్ కుమార్, పి. శ్రీనివాస్, ఎం. వెంకటేష్, ఏ. తరుణ్, వి. జగదీష్, ఏ. మహేష్, ఏ.శ్రావణి లు తమ విశేష సేవలనందించన వారిని సత్కరించారు

## మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు



**లక్కవరపుకోట, మే 25, మేజర్ న్యూస్:** ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఎల్కోట మండలం మండల కేంద్రంలో గల శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వేద పండితుల అక్కా జోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో భక్తుల ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు నెలలో ఒకసారి వచ్చే ఈ మహాశివరాత్రి సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తే శివానుగ్రహం పుష్కలంగా లభిస్తుందని భక్తుల కోరికలు నెరవేరుతాయని వారి ఇంటిలో ఉన్న కష్టాలు తీరుతాయని శ్రీహరి శర్మ భక్తులకు తెలియజేశారు శివుడు బోలా శంకరుడు అని మామూలుగా పూజిస్తేనే అనేక వరాలు ఇచ్చే దయామయుడు అని ఇలాంటిది ప్రత్యేక రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా శివాను గ్రహాన్ని పుష్కలంగా పొందగలమని అన్నారు దైవచింతన లో ఉంటూ ధర్మామార్గం భక్తులు నడుచుకుంటే ఎటువంటి కష్టాలు రాకుండా భగవంతుడు అడ్డుపడతాడని సూచించారు

## ఎదురెదురుగా లారీలు ఢీకొని కూలీ మృతి

**రామభద్రపురం, మే 25, మేజర్ న్యూస్:** గ్రీన్ ఫీల్డ్ హైవేలో 386 మైలు రాయి రావి వలస గ్రామానికి వెళ్ళే దారి వద్ద హైవే పనులకు వినియోగించే డంపర్ లారీలు ఎదురెదురుగా డీ కొన్న ఘటనలో ఇదే లారీలో ప్రయాణిస్తున్న కూలీ మృతి చెందినట్లు ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన సైలాస్ సాహెూ 40 అక్కడికక్కడే మృతి చెందారు. లారీలు బలంగా డీ కొట్టడంతో అందులో ఉన్న సాహో ఆ దాటికి లారీ నుంచి కిందపడడంతో రెండు వాహనాల మధ్య చిక్కుకుని మృతి చెందాడు. అలాగే ఇంకో కూలీ గాయాలతో బయట పడి చికిత్స పొందుతున్నాడు. మృతునికి వివాహం అయ్యి ఇద్దరు పిల్లలున్నట్లు తెలిపారు. బీహార్ నుంచి రోడ్డు పనులకు వచ్చి ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి పోస్ట్ మార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## అమరావతిలో విశ్వకర్మ యజ్ఞానికి సన్నాహాలు



**విజయనగరం టౌన్ , మే 25, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రక్రియ లో భాగంగా ఆదివారం స్థానిక కెవిఎస్ హెూటల్ లో ఉత్తరాంధ్ర జిల్లాలోని విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమరావతిలో జరుగుతున్న రాజధాని పునర్నిర్మాణం సఫలమయ్యేలా తోడ్పడుతూ రాష్ట్రంలోని 26జిల్లాల విశ్వబ్రాహ్మణుల స్వచ్ఛంద సేవతో విశ్వకర్మ మహాయగ్నం జరిపేందుకు సన్నాహాలు చేస్తూ చర్చించడం జరిగింది. ఈ మహాయజ్ఞం కార్యక్రమానికి కన్వీనర్ గా భాధ్యతలు తీసుకున్న వేముల కన్నా ప్రసాదరావు మాట్లాడుతూ పంచవృత్తులకు చెందిన విశ్వ బ్రాహ్మణులంతా ఈ మహాయజ్ఞంలో ఏకదీక్షతో పాల్గొని రాష్ట్రప్రభుత్వానికి రాజధాని నిర్మాణం నిరాటంకంగా సాగడానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విశ్వబ్రాహ్మణ పురోహితులు శాస్త్రయుక్తంగా జరిపించే విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞానికి సిఎమ్, డిప్యూటీ సి ఎమ్ లను ఆహ్వానిద్దామన్నారు. యజ్ఞానికి అనుమతి కోరుతూ లేఖలు సమర్పించామన్నారు. అనుమతి రాగానే అందరి మద్దతుతో కార్యాచరణ జరుగుతోందన్నారు. విశాఖ నాయకుడు గోడి నరసింహాచారి విశ్వ బ్రాహ్మణుల విశిష్టతను వివరించారు. మహాయజ్ఞానికి అందరూ మద్దతు తెలుపుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కెవిఎస్ హెూటల్ యజమాని కుప్పిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ విరాట్ విశ్వకర్మ మహా యజ్ఞానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఎక్కడ జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు తాను ఏ సమయంలోనైనా సిద్ధంగా ఉన్నానన్నారు .ఈ కార్యక్రమం కి కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు స్వాగతం పలికారు. జాణా ప్రసాద్ తదితర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి




**పూసపాటిరేగ, మే 25, మేజర్ న్యూస్:** మండలంలోని కోనాడ గ్రామానికి చెందిన బొడ్డు భూలోక (37) శనివారం అర్ధరాత్రి సమయంలో ఉరి వేసుకొని మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఆర్థిక పరిస్థితులే కారణమా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి మృతుడు భూలోక భార్య రెండేళ్ల కిందటే ప్రమాదవశాత్తు మరణించింది. దీనితో భూలోక తన ముగ్గురు పిల్లలను పెంచుకుంటూ వస్తున్నారు. ముగ్గురు పిల్లల్లో చిన్నబ్బాయి రెండో తరగతి చదువుతుండగా మిగిలిన ఇద్దరు బాలికలు ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఉరి వేసుకుని మృతి చెందిన భూలోకకు మనస్థాపం చెంది మృతి చెందాడ లేక ఆర్థిక పరిస్థితులే కారణమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేదలకు 'కోట్ల' ఆపన్న హస్తం





**పూసపాటిరేగ, మే 25, మేజర్ న్యూస్:** పేదవారి పిల్లల్లో ఆత్మ స్థైర్యం కల్పించడం, అట్టడుగున ఉన్నవారికి విద్య, వివాహం, ఉపాధి రంగాల్లో ప్రవీణ్యం కల్పిస్తూ వారిని ముందుకు నడిపించడమే లక్ష్యంగా అండగా ఉంటూ ఆర్థిక చేయూత నిస్తున్నారు. ఆయనే మండలంలోని కొవ్వాడ పంచాయతీ సర్పంచ్, జనసేన నాయకుడైన కోట్ల రఘు అని టక్కున గుర్తొచ్చేది. ఇప్పటికే పలు దేవాలయాల నిర్మాణాలకు తన సొంత సొమ్మును వెచ్చించే ఆర్థిక సహకారాన్ని అందించగా, తాజాగా పూసపాటిరేగ మండల పరిషత్ కార్యాలయంలో తాత్కాలికంగా పనిచేస్తున్న దే బార్కి నారాయణమ్మ వివాహం చేసుకుంటానని ఆర్థిక సాయాన్ని చేయాలంటూ సర్పంచ్ కోట్ల రఘును ఆశ్రయించింది. దీనితో ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసేందుకు రఘు ముందుకు వచ్చారు. నారాయణమ్మ వివాహం నిమిత్తం తన వంతు ఆర్థిక సాయం గా రూ.10 వేలు నగదు రూపంలో ఆపన్న హస్తాన్ని అందించారు. అదేవిధంగా డిల్లిమర్ల మండలంలోని జడ్జ్ పేట గ్రామానికి చెందిన పడాల హరికృష్ణ ఉన్నత చదువులు చదివినప్పటికీ పోటీ పరీక్షలకు కోచింగ్ కు వెళ్లేందుకు ఆర్థిక పరిస్థితులు ఆ కుటుంబానికి సహకరించలేదు. దీనితో జనసేన అధినేత కోట్ల రఘును ఆశ్రయించిన హరికృష్ణ పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకునేందుకు ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలంటూ రఘును ఆశ్రయించగా, అందుకు సానుకూలంగా స్పందించి రూ.10 వేల రూపాయలను నగదు రూపంలో ఆర్దిక సాయం చేశారు. అవసరమైతే కోచింగ్ కు సరిపడే నగదును అందించేందుకు పూర్తి ఆర్థిక సహకారాన్ని అందిస్తానంటూ రఘు ఆ నిరుపేద కుటుంబానికి భరోసా అందించడం గమనార్హం.

## ఉన్నత చదువులపై అవగాహన సదస్సు



**బొబ్బిలి, మే 25, మేజర్ న్యూస్:** హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ బొబ్బిలి వారి ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ కనపరచిన ముస్లిం విద్యార్థినీ విద్యార్థులకు అభినందన సభ మరియు ఉన్నత చదువులపై అవగాహన సదస్సును ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్, విశిష్ట అతిథిగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీమతి జి. భవ్య రెడ్డి, కారుణ్య ఫౌండేషన్ అధినేత జె సి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలు పిల్లల జీవితంలో చాలా కీలకమైన సమయమని, క్రమశిక్షణతో తల్లిదండ్రులను గురువులను గౌరవించి, మంచి ఉన్నత స్థితిలో స్థిరపడి తమ గ్రామానికి పట్టణానికి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దుస్సాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ ని, డిఎస్పీ శ్రీమతి జి భవ్య రెడ్డి ని, ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ స్మారక అవార్డును స్వీకరించబోతున్న జె సి.రాజు ని ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే బక్రీద్ పండుగ సందర్భంగా పేదలకు నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది.హుదా కమిటీ కార్యదర్శి షేక్ జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హుదా అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మదరస సిరాజుల్ ఉలూమ్ ప్రిన్సిపల్ అబుల్ కలాం, కో ఆప్షన్ సభ్యులు రియాజ్ ఖాన్, రోటరీ సభ్యులు ప్రవీణ్ కుమార్, హుదా కమిటీ సభ్యులు ఇంతియాజ్, బాబ్జి, హమీద్, మోరిస్ మాస్టర్, రహీమ్ ఖాన్,జి.ఎం.ఖాన్, మదీనా పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి...



**సారవకోట, మే 25, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలోని చీడిపూడి గ్రామానికి చెందిన గేదెల చినబాబు,రమణమ్మ దంపతుల రెండవ కుమారుడు గేదెల షణ్ముఖరావు ఈ నెల 10వ తేదీన లావేరు మండలం తాళ్లవలస గ్రామం వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈయన అనకాపల్లిలో తాపీ పని చేసేందుకు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. వెంటనే రిమ్స్ ఆసుపత్రికి తరలించి ఈనెల 19వ తేదీ వరకు చికిత్స అందించారు. రిమ్స్ వైద్యులు సూచన మేరకు 19వ తేదీన విశాఖ కేజీహెచ్ కి తరలించారు. పరిస్థితి విషమించి (ఆదివారం) 25వ తేదీన షణ్ముఖరావు తుది శ్వాస విడిచాడు. లావేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఐఏఎస్ సాధించా...



**జలుమూరు, మే 25, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలోని అల్లాడపేటకు చెందిన బాన్న వెంకటేష్ కు సివిల్ సర్వీసులో 15వ ర్యాంకు సాధించిన విషయం పాఠకులకు తెలిసిన విషయం. ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన అల్లాడపేటకు ఆదివారం రావడంతో గ్రామస్తులు ఘనముగా స్వాగతం పలికారు. బా న్న వెంకటేష్,ఐఏఎస్ అతనిని ఆదర్శంగా తీసుకోవాలని, మరి అంత మంది అత్యున్నత క్యాడర్లో నిలబడాలని జడ్పిటిసి ప్రతినిధి మెంద విజయశాంతి రాంబాబు, ఈ ఎన్ టి స్పెషలిస్ట్ సిహెచ్ నారాయణరావు, దుంగ సుధాకర్ రావు, రిటైర్డ్ జడ్జి ఎం రామకృష్ణారావు కొనియాడారు. జోగారావు మాస్టారు చెప్పినట్లు ఐఏఎస్ సాధించాలంటే సంకల్పం, నిబద్ధత,పట్టుదల, విశాలమైన హృదయం ఉంటే అది సాధించవచ్చునని, ఆ సాధించిన వారిలో బాన్న వెంకటేష్ ఒకరిని కొనియాడారు. బాన్న వెంకటేష్, ఐఏఎస్ వారిని ఘనముగా దుస్సాలవులతో, బో కోలు తో, గ్రామస్తులు, జిల్లా వెలమ సంఘం వారు సత్కరించారు. తల్లిదండ్రులు ప్రోత్సాహముతో నేను ఈ స్థాయికి వచ్చానని బాన్న వెంకటేష్, ఐఏఎస్ పేర్కొన్నారు. గజమాలతో గ్రామస్తులు వెంకటేష్ సత్కరించారు. ఆయన మాట్లాడుతూ తనకు క్రికెట్ అంటే చాలా ఇష్టమని,నేను జిల్లా స్థాయిలో ఆడానని, రాష్ట్రస్థాయికి వెళ్లలేకపోయానని తెలిపారు. గ్రామీణ మధ్యతరగతి కుటుంబాలకు, విద్య అనేది ఒక ఆయుధం కాబట్టే పేద విద్యార్థులకు తన వంతు అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. వెంకటేష్ తమ్ముడు కూడా ఇస్రో లో సైంటిస్ట్ గా పనిచేస్తున్నారు. వెంకటేష్ ప్రాథమిక విద్యాభ్యాసం అంతా అల్లాడుపేట లోనే సాగింది. 10వ తరగతి ముసపపేటలో ప్రైవేటు స్కూలులో విద్యను అభ్యసించాడు. అనంతరం ఇంటర్ ఓ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేసాడు. ఐఏఎస్ అనే కాన్సెప్ట్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చదువుతున్నప్పుడే నాకు ఆసక్తి కలిగి ఉందని తెలిపారు. చిన్నతనము నుంచి కృషి పట్టుదలతో చదివి వెంకటేష్ ఈ స్థాయికి చేరుకున్నట్లు ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు. వెంకటేష్ ను గ్రామస్తుల అభినందనలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసరావు, బంధు వర్గం, గ్రామస్తులు, నీటి సంఘం అధ్యక్షులు కింజరాపు సత్యనారాయణ, దు ద్ది రాజేశ్వరరావు, ఎక్స్ సర్పంచ్ రమణమూర్తి, హనుమంత రంగనాథం, వెలమల ఇంద్రసేన, వెలమల సత్యనారాయణ, ఎం. డిల్లేశ్వరరావు, జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం




**డుంబ్రిగుడ, మే 25, మేజర్‌న్యూస్:** క్రీడలతోనే మానసిక ఉల్లాసమని గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి సునీత అన్నారు.మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరాల భాగంగా గ్రంథాలయ శాఖ అధికారిని శెట్టి.సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు కబడి పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని చెప్పారు. విద్యార్థులు విజ్ఞానం మరింత పెంపొందించుకోవాలంటే ప్రతి ఒక్కరూ గ్రంథాలయానికి ఆశ్రయించాలని ఆమె చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు విద్యాతో పాటు క్రీడల్లో కూడా రాణించేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. గ్రంథాలయ శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చాపరాయి జలపాతంలో పర్యాటకుల సందడి



**డుంబ్రిగుడ, మే 25, మేజర్‌న్యూస్:** పర్యాటక కేంద్రంగా ప్రఖ్యాతి గాంచిన మండలంలోని చాపరాయి జలపాతంలో ఆదివారం అధిక సంఖ్య లో పర్యాటకులు సందర్శించి సందడి చేశారు. పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం పర్యాటకులతో కిటకిటలాడింది. వేసవి సెల వులు కావడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. గిరిజన సంప్రదాయమైన వేషధారణ ధరించి దింసా నృత్యాలు ప్రదర్శిస్తూ,జలపాతంలో స్నానాలు చేస్తూ ఆనందంగా గడుపుతున్నారు.

## రెండు దశాబ్దాల తరువాత కలుసుకున్న టెన్త్ బ్యాచ్ విద్యార్థులు



**రావికమతం, మే 25, మేజర్‌న్యూస్:** 20 ఏళ్ల తర్వాత పదో తరగతి చదువుకున్న ఒకే బ్యాచ్ కి చెందిన విద్యార్థులు తాము చదువుకున్న హైస్కూల్లో ఆదివారం సమావేశమయ్యారు. 2005 బ్యాచ్ కి చెందిన రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అప్పట్లో ని చిలిపి చేష్టలు, ఉపాధ్యాయుల విద్యాబోధన, చదువులో టాప్ విద్యార్థుల వివరాలు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరు ఏ రంగాలలో స్థిరపడింది వివరించారు. వైవాహిక స్థితి సంతానం వివరాలు కూడా తెలియజేశారు.

## చోడపల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

### - ఇంటింటి కులాయి ట్యాంకుకు శంకుస్థాపన

### - తడి చెత్త పొడి చెత్త డస్ట్ బిన్నులు పంపిణీ చేసిన



**అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం చోడ పల్లి గ్రామంలో జల జీవనం ఇంటింటి కొళాయిలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేశారు సుమారుగా ఐదు వందలు ఇల్లులు కు సుమారుగా 80 లక్షలు నిధులతో పనులు ప్రారంభం చేశారు ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ . తడి చెత్త పొడి చెత్త సంబంధించిన డస్ట్ బిన్ లు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు..కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండి బోయిన భాను వెంకట్, ఒడిశిల సన్యాసిరావు మాజీ సర్పంచ్ కర్ర అప్పారావు, వైస్ సర్పంచు చొప్ప గురునాథం, కాకి నూకరాజు గెద్దాడ నూకరాజు ఎల్లా లోకనాథం కాకి శంకరు అనుసూర్ రమణ వడిశిల నాగేశ్వరరావు వడిసిల నాగేశ్వరరావు, పత్రి సింహాసనం రామస్వామి బయన్న ముత్తయ్య అధికారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదిరులు పాల్గొన్నారు..

## హైదరాబాదులో రైలు ప్రమాదం దొండపూడి వివాహిత మృతి



**రావికమతం, మే 25, మేజర్‌న్యూస్:** హైదరాబాదులో ఆదివారం చోటు చేసుకున్న రైలు ప్రమాదంలో దొండపూడి గ్రామానికి చెందిన వివాహిత మృతి చెందింది. గండి మైసమ్మ ప్రాంతంలో నివాసముంటున్న మట్టా శ్వేత 33 స్వగ్రామం వచ్చేందుకు ఉదయం తన ఇరువురు పిల్లలతో రైలు ఎక్కిన ఆమె చర్లపల్లి వద్ద భోగి మారే ప్రయత్నంలో కాలు జారిపడి మృతి చెందింది... ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న భర్త వెంకటేష్, పిల్లలు రిత్విక్ 12 చేతన్ 7 తో కలిసి జీవిస్తున్నారు. స్వగ్రామం వచ్చేందుకు ఉదయం హైదరాబాదులో ఇరువురు పిల్లలతో సహా రిజర్వేషన్ భోగి కాక వేరొక భోగి ఎక్కారు. చర్లపల్లి రైలు ఆగడంతో ఇద్దరు పిల్లలను తన రిజర్వేషన్ బోగీ ఎక్కించింది తాను భోగి ఎక్కే ప్రయత్నంలో కాలుజారి పడి మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కోడలు మానవులతో సహా ఇంటికి వస్తారని ఆశగా ఎదురుచూస్తున్న తాత, నానమ్మ లు మట్టా అప్పారావు, ముసలమ్మలకు కోడలు ప్రమాదంలో మృతి చెందిందన్న సమాచారంతో బోరున విలపిస్తున్నారు . వీరి రోదన కు బంధువులు, ధుఃఖ సాగరంలో మునిగారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలమకున్నాయి.

## ఘనంగా ముత్యమాంబ అమ్మవారి ఒడ్డు పండగ



**దేవరాపల్లి, మే 25, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం గ్రామంలో ఆదివారం శ్రీముత్యమాంబ అమ్మవారి ఒడ్డు పండగ ఘనంగా జరిగింది. మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూరె బాబురావు, ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దేముడు నాయుడు, దాసరి గోపి, చలుమూరు చంద్రమోహన్, దాసరి మంగు నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పల్లా శ్రీనివాసరావును కలిసిన గాజువాక టిడిపి నాయకులు

**గాజువాక, మే 25, మేజర్‌న్యూస్:**కడపలో ఈనెల 27న తెలుగుదేశం మహానాడు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. మహానాడు ఏర్పాట్లలో నిమగ్నమైన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుని గాజువాక టిడిపి నాయకులు ఆదివారం కలిశారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా రాయలసీమ కడప గడ్డపై మన ఆరాధ దైవం విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రాముడు జ్ఞాపకార్థంగా జరగబోయే మహానాడు కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించేందుకు గాజువాక ముద్దుబిడ్డ, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అహర్నిశలు శ్రమిస్తున్నారు. కడప ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో 73 వ వార్డు అధ్యక్షులు సింగూరి అనంత్, 66 వార్డు అధ్యక్షులు గోమాడ వాసు,టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షుడు రతన్ కాంత్ , 66 వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ గూడుపు సత్యనారాయణ, 73వ వార్డు ప్రధాన కార్యదర్శి, నంబారు దేవుడు, బుల్లెట్ శ్రీను, తదితరులు ఆదివారం కలిశారు.



## పోగొట్టుకున్న బంగారం తిరిగి ఇచ్చిన ఆటో డ్రైవర్ నిజాయితీకి అభినందనలు



**రావికమతం, మే 25, మేజర్‌న్యూస్:** పోగొట్టు కున్న బంగారు ఆభరణం 16 రోజుల తర్వాత తిరిగి ఇచ్చిన ఆటో డ్రైవర్ నిజాయితీని పలువురు అభినందించారు. కొత్తకోట గ్రామానికి చెందిన శాంతి ఆటో యూనియన్ సభ్యులు కొప్పు శ్రీనివాస్ నర్సీపట్నం నుంచి కొత్తకోట ప్రయాణికులతో చేరుకున్నారు. ప్రయాణికులు దిగిపోయిన తర్వాత పావు తులం బరువున్న కేడఎం గుర్తు ఉన్న బంగారం లాకెట్టు ఆటోలోని గుర్తించిన శ్రీనివాస్ దానిని భద్రపరిచారు. దీనిపై విచారణ అనంతరం నర్సీపట్నంలో ఆటో ఎక్కిన చెట్టుపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని గా నిర్ధారించుకున్నారు. ఈమె గుంటూరులో చదువుతున్నందున ఆదివారం యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో ఆమె తండ్రి రాముకు కొత్తకోటలో ఆభరణం అందజేశారు.

## జనసేన పార్టీలోకి సుమారుగా 200 మంది చేరిక



**వి మాడుగుల, మే 25, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు పెందుర్తి శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ రాయ రెడ్డి కృష్ణ మండల పార్టీ అధ్యక్షులు శివాజీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు కింతలి వల్లపురం గ్రామ శాఖ అధ్యక్షులు దామ రౌతు అశోక్ ఆధ్వర్యంలో మాడుగుల మండలం కింతలి వల్లపురం గ్రామం లో వైఎస్ఆర్సిపి నుండి జనసేన పార్టీలోకి సుమారుగా 200 మంది తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా పార్ల మెంట్ ఇంచార్జ్ ఒంపూరు గంగులయ్య చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పి వీ ఎస్ ఎన్ రాజు నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాజన్న సూర్య చంద్ర ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేట్స్ శారదా దేవి త్రివేణి లక్ష్మి చౌదరి వీర మహిళలు కళావతి పార్వతి గుమ్మడి శ్రీరామ్ రోబ్బా మహేష్ నాలుగు మండలాల నుండి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు సమక్షంలో ఎక్స్ వీఆర్వో తాళ్లపరెడ్డి త్రినాథ్ అనుచరులు మై చర్ల ఈశ్వర్ రావు మై చర్ల అర్జున గణపతి నాయుడు దండి చంద రావు మై చర్ల గణేష్ దాము రౌతు శ్రీనివాసరావు నక్క లావరాజు శ్రీధర వీరి అనుచరులు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రమేష్ బాబు మాట్లాడుతూ నెలలో 8 రోజులు ఎనిమిది నియోజకవర్గాలు తిరుగుతానని కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నేను మీ అందరికీ అండదండగా ఉంటానని ఏ కష్టం వచ్చినా నేరుగా నా దగ్గర రావచ్చని పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకి మంచి భవిష్యత్తు ఉంటుందని రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్తకి మంచి జరుగుతుందని మీరందరూ కష్టపడి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించడానికి ఎంతో కష్టపడ్డారని ఆయన అన్నారు.

## పైసా వసూళ్లలో జిల్లా ఆసుపత్రి ప్రథమ స్థానం



**టెక్కలి, మే 25, మేజర్‌న్యూస్:** పాజిటివ్ పబ్లిక్ ప్రేసెప్షన్ సర్వే ఐవిఆర్ఎస్ 4వ నెల రిపోర్ట్ విడుదల ప్రకారం రోగుల నుండి డబ్బులు వసూళ్లు చేయడంలో టెక్కలి జిల్లా ఆస్పత్రి ప్రథమ స్థానంలో ఉందని స్పష్టం చేసింది. ఈ రిపోర్టు ప్రకారం ఇటీవలే ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్, క్యాజువాలిటీ విభాగంలో కుట్లు వేస్తున్న ప్రాంతంలో రోగుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు తాజాగా నిజమయ్యాయి. ప్రభుత్వం పేద ప్రజల కోసం కొన్ని కోట్ల రూపాయలతో ఆసుపత్రిని అభివృద్ధి చేస్తూ, పనిచేస్తున్న వారికి వేళల్లో జీతాలు ఉన్నప్పటికీ అక్కడ సిబ్బంది మాత్రం కక్కుర్తి పడుతూ పేద రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆస్పత్రిను ప్రైవేట్ ఆస్పత్రి కంటే హీనంగా మారుస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి మరలా ఇలాంటి వసూలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానిక రోగులు కోరుకుంటున్నారు.

## హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు



**అచ్చుతాపురం, మే 24, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దొప్పర్ల శివారు రాయగరువు గ్రామం లో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూంద్రపు శేషు శనివారం సాయంత్రం అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది మాట్లాడుతూ పాడి రైతుల ందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాయగరువు హెచ్ పి సి సెంట రలో అధిక పాలు సరఫరా చేస్తున్న రైతులకు సన్మానం చేశారు ముగ్గురు పాడి రైతులను ఎంపిక చేసి మొదట బహుమతి కె రవణమ్మ రెండు బహుమతి కె మాలతి మూడు బహుమతి కె పుష్ప కి బహుమతులు అందజేయడం జరిగింది అదే విధంగా హెరిటేజ్ డైరీ మేనేజర్ చేతుల మీదుగా సన్మానం చేశారు వెర్టేజ్ అసిస్టెంట్ సిహెచ్ రాము, కె వెంకట్రావు,కె శ్రీను కె సరోజిని,కె సన్యాసిరావు,కె సన్యాసినాయుడు మొదలైన రైతులు పాల్గొన్నారుం

## అయ్యన్నకు కృతజ్ఞతలు తెలిపిన రేషన్ డీలర్లు



**నర్సీపట్నం, మే 25, మేజర్‌న్యూస్:** రేషన్ మొబైల్ వాహనాలు రద్దు చేసి, డీలర్లకు పాత విధానాన్ని మళ్లీ అమలు చేసినందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు కు నర్సీపట్నం రేషన్ డిపో డీలర్లు అసోసియేషన్ సభ్యులు ఆదివారం నర్సీపట్నంలో స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు రేషన్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండానే వారి నివాసాల వద్దకే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, డీలర్లకు సూచించారు.

## గౌరవ వేతనాలు చెల్లించాలి



**చింతపల్లి, మే 25, మేజర్‌న్యూస్:** ప్రజా ప్రతినిధులకు (ఎంపిటిసి) చెల్లించవలసిన గౌరవ వేతనాన్ని ప్రభుత్వం విడుదల చేయాలని ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు ప్రత్యక్ష రాజకీయా లలో ప్రజలచేత ఎన్నుకోబడిన ఎంపీటీసీ లకు ప్రతినెల గౌరవ వేతనాలను చెల్లించాల్సి ఉందన్నారు. అయితే గౌరవ వేతనాలను ప్రభుత్వం ఏ నెలకు ఆ నెల చెల్లించవలసి ఉండ గా, గత ప్రభుత్వంలో ఏడు నెలలు, ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఏ ఒక్క నెలలోనూ ఎంపీటీసీ లకు గౌరవ వేతనాలు విడుదల చేయలేదని ఆయన అన్నారు. ఇప్పటివరకు సుమారు పదిహేను మాసాలుగా ఎంపీటీసీ లకు గౌరవ వేతనాలు చెల్లించ కుండా ప్రభుత్వా లు తమనుఅగౌరవపరుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యక్ష రాజకీయాలలో ప్రజల చేత ఎన్నుకోబడిన తమకే ప్రభుత్వం వేతనాలు విడుదల చేయకుంటే ప్రజల సంక్షేమానికి, తమ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను తాము ఏ విధంగా నిర్వహించగలమని ఆయన అన్నారు.ఇప్పటి కైనా కూటమి ప్రభుత్వం స్పందించి, ఎంపీటీసీ లకు చెల్లించవలసిన గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు..

## భారత జవానులకు కసింకోట ప్రజలు సంఘీభావం ర్యాలీ



**కసింకోట, మే 25, మేజర్‌న్యూస్:** ఇటీవల పాకిస్తాన్ టెర్రరిస్టులు తలపెట్టిన బహల్గాం ఘటనకు భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో భారత జవానులకు, భారత ప్రభుత్వానికి కసింకోట మాజీ సైనిక ఉద్యోగులు, భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలు ఆదివారం సంఘీభావం తెలుపుతూ భారత జాతీయ జెండాలతో తరంగయాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగ యాత్ర కసింకోట పెద్ద బజారు నుండి మెయిన్ రోడ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, మాజీ సైనిక ఉద్యోగులు అధ్యక్షులు గొంతిన రమణ, కూటమి నాయకులు దాసరి బాబు, సిద్ది రెడ్డి శ్రీనివాసరావు, ప్రగడ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**పరవాడ, మే 25, మేజర్‌న్యూస్:** మండలంలో గల వాడ చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995-1996 సంవత్సరం 10వ తరగతి ముప్పది వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వాడ చీపురుపల్లి ఉన్నత పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. చిన్ననాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులు జ్ఞాపకం చేసుకుంటూ ఆనందంగా గడిపారు .అనంతరం చిన్ననాటి చదువుకున్న మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ ఆత్మీయంగా ఆనందంగా గత 30 సంవత్సరాలు క్రితం ఒకచోట చదువుకున్న మధుర జ్ఞాపకాలు ఒకచోట కలవడం సంతోషంగా ఉందని భావోద్వేగానికి గురై సంతోషం వ్యక్తం చేశారు. ఇకనుండి ప్రతి సంవత్సరం అందరం ఒకచోట కలుసుకొని కష్టసుఖాలు పాలు పంచుకుంటామని అనుకున్నారు. 2018 లో విద్యార్థులందరూ కలుసుకొని ఒక వెల్ఫేర్ అసోసియేషన్ గ్రూపు ఏర్పాటు చేశారు .ఎవరికీ ఏమి కష్టం వచ్చినా. అనారోగ్యం వచ్చిన, లేదా మరణించిన అందరూ కలిసికట్టుగా వాళ్లకి సహాయం చేయడం కోసం ప్రత్యేకంగా గ్రూప్ లో చర్చిస్తామని దానికి అందరూ సహకరించాలని కోరారు.పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలి

### : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, మే 25, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయడంలో మాస్టర్ ట్రైనర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రెండురోజుల యోగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లాకలెక్టరు విజయ కృష్ణన్ ఆదివారం ఉదయం సందర్శించారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ ట్రైనర్లను ఉద్దేశించి జిల్లా కలెక్టరు మాట్లాడుతూ యోగా శిక్షణా శిబిరంలో చక్కగా యోగా శిక్షణ తీసుకొని, తదుపరి మండలాలలో యాబై మందికి శిక్షణ అందించాలని తెలిపారు. మండల స్థాయిలో శిక్షణ అందించుటకు మాస్టరు ట్రైనర్లకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో మాస్టర్ ట్రైనర్లు బాధ్యత కీలకమని, మండలంలో శిక్షణ తీసుకున్న ట్రైన్లర్లు గ్రామాలలో కనీసం యాబైమందికి తక్కువ కాకుండా యోగా నేర్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరు యోగాంధ్ర యాప్ నందు నమోదు కావాలని, అదేవిధంగా ప్రజలు పెద్దఎత్తున యాప్ లో రిజిస్ట్రేషను చేసుకొని, ఈ కార్యక్రమంలో భాగస్వాములు చేసేవిధంగా అవగాహన, ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేసేవిధంగా ప్రోత్సహించాలని, యోగాతో ఆరోగ్యం వస్తుందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా టూరిజం అధికారి కె. మనోరమ , జిల్లా ఆయుష్ అధికారి డా. కె. లావణ్య, యోగా సంస్థల అబ్యాసకులు, మాస్టరు ట్రైనర్లు పాల్గొన్నారు.

### తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే

## చిన్నారి మృత దేహం తరలింపు

**విచారణకు ఆదేశం - నివేదిక ఆధారంగా చర్యలు**

**- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, మే 25, మేజర్‌న్యూస్:** కేజీహెచ్ లో మృతి చెందిన అర్జున్, శైలు దంపతుల కుమార్తె మృత దేహంను కేజీహెచ్ నుండి అంబులెన్సు లో కొత్తవలస వరకు తీసుకువచ్చి వదిలేశారు అని కొన్ని పత్రికలలో ప్రచురతమైన వార్తలో నిజం లేదని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు.

చిన్నారి తల్లిదండ్రులు వారి సొంత వాహనంలో ఇంటికి తీసుకెళ్తామని చెప్పడంతో వారి విజ్ఞప్తి మేరకు మృతదేహాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని ప్రాథమిక విచారలో తెలిందని వివరించారు.

అయినప్పటికీ విచారణ అధికారం నియమించి సమగ్ర దర్యాప్తు చేసిన నివేదిక అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషాను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారి కార్యాలయంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గా పనిచేస్తున్న అందత్వ నివారణ సంస్థ జిల్లా మేనేజర్ డాక్టర్ విశ్వేశ్వర నాయుడను విచారణాధికారిగా నియమించినట్లు తెలిపారు. విచారణ అధికారి నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# మాస్టర్ ట్రైనీలుగా 284 మంది రిజిస్ట్రేషన్

## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్



**పాడేరు, మే 25, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర 2025 లో భాగంగా ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో నెల రోజులపాటు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రతి జిల్లా నుండి 100 మంది మాస్టర్ ట్రైనర్లుగా నమోదు చేయించాల్సి ఉండగా మన జిల్లాలో 284 మంది పిఈటిలు, పీడీలు, యోగ నైపుణ్యులు మాస్టర్ ట్రైనర్లుగా నమోదు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. జిల్లా యోగా నోడల్ అధికారి ఎస్డిసి ఎం వి ఎస్ లోకేశ్వరరావు ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లు ఆదివారం పాడేరు, రంపచోడవరం, చింతపల్లి ఇతర కేంద్రాలలో ఆన్లైన్ లో ఆఫ్ లైన్ లో యోగ సాధన చేశారు. అదేవిదంగా ట్రైనర్లు గా 3,168 మంది అవసరం కాగా ఇప్పటి వరకు 736 మంది మాత్రమే నమోదు చేసుకున్నారు. దీనిని సీరియస్ గా తీసుకున్న కలెక్టర్ ఆదివారం రెండు పర్యాయలు మండల స్థాయి అధికారులతో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహిచి యోగ శిక్షకులను త్వరగా గుర్తించి నమోదు చేయాలని ఆదేశించారు. యోగ శిక్షకులకూడా మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ అందజేసి వారి ద్వారా గ్రామ మండల జిల్లా స్థాయిలో వివిధ కేటగిరీలకు చెందిన ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎన్ఆర్ఈజీఎస్ వేజ్ సీకర్స్, ఎస్ హెచ్ జి సభ్యులు, పోలీస్ అటవీ శాఖల సిబ్బంది అధికారులు, పర్యాటకులు మొదలగువారితో యోగాభ్యాసం చేయిస్తారని కలెక్టర్ వివరించారు. యోగ గురువులుగా పది మంది కి గాను 75 మంది నమోదు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.



## ఆటోను ఢీకొన్న కారు పలువురికి గాయాలు

**అక్కయ్యపాలెం, మే 15, మేజర్‌న్యూస్:** పెదగంట్యాడ ప్రాంతానికి చెందిన కళ్యాణి కుటుంబ సభ్యులతో రైల్వే స్టేషన్ కు వెళుతుండగా రాంగ్ రూట్లో వచ్చిన కారు అక్కయ్యపాలెం వద్ద వీరిని ఢీకొంది. వీరందరూ పలాసలో ఉండే అమ్మవారి దర్శనానికి వెళుతున్నారు. భాస్కర్ రావు వరలక్ష్మి కాశి రావు తీవ్రంగా గాయపడ్డారు. మరో ఇద్దరు స్వల్ప గాయాలయ్యాయి. మొత్తం ఆరుగురు ఆటోలో ఉన్నారు ట్రాఫిక్ ఎస్ఐ ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు.క్షతగాత్రులు కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.










## ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు






**విశాఖపట్నం, మే 25, మేజర్‌న్యూస్:** ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అని 13 ఆంధ్రా ఎన్సిసి బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ కమాండింగ్ ఆఫీసర్ నీరజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం రుషికొండలోని గాయత్రి కాలేజీలో మూడవ బెటాలియన్ ఎన్సిసి పది రోజుల శిక్షణ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో నేతృత్వంలో పర్యావరణ పరిరక్షణ కోసం కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. ఎన్సిసి శిక్షణా కార్యక్రమాలతో పాటు పరిసరాల పరిశుభ్రత మన బాధ్యత అనే అంశాన్ని తమ క్యాడెట్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. మొక్కలు నాటండి చెట్లను కాపాడండి అని కోరుతూ దేశీయ విత్తనాలు, ఔషధ గుణాలున్న చెట్ల విత్తనాలు, పక్షులు గూళ్ళు పెట్టుకునే చెట్లు, పక్షులకు ఇతర జీవులకు ఆహారాన్ని ఇచ్చే చెట్లకు సంబంధించిన విత్తనాలు తమ క్యాడేట్స్ తో సేకరించి గ్రీన్ క్లైమేట్ టీం తో కలిసి విత్తన బంతులు తయారు చేస్తున్నామన్నారు. జీవరాశితో కలకలలాడుతూ ఉన్న గోళం ఇంకొకటి లేదన్నారు. మన భూగోళం మీద ఉన్న జీవరాశిని కాపాడుకునే బాధ్యత మనదే అన్నారు. జూన్ 5 ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తమ క్యడెట్లు పర్యావరణ పరిరక్షణ కోసం చేయవలసిన కార్యక్రమాలు మీద అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

# ఎల్ వీపీఈఐ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డు నందు వైటాథాన్ రన్




**విశాఖపట్నం, మే 25, మేజర్‌న్యూస్:** ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో (ఎల్‌విపిఇఐ) రెటినోబ్లాస్టోమా (కంటి క్యాన్సర్) యొక్క ముందస్తు గుర్తింపు గురించి అవగాహన కల్పించడానికి, దాని చికిత్స కోసం నిధులను సేకరించడానికి 'వైటాథాన్' రన్ యొక్క నాల్గవ ఎడిషన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమం మే 11-17 మధ్య వారం పాటు నిర్వహించి రెటినోబ్లాస్టోమా అవగాహన వారాన్ని పురస్కరించుకోడానికి నిర్వహించబడింది. ఈ రన్‌ను ఆదివారం ఉదయం ఆర్ కె బీచ్ రోడ్డులోని కాళీ మాత ఆలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ వీపీఈఐ జిఎమ్ఆర్ వరలక్ష్మి క్యాంపస్‌లో అడ్జంక్ట్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ సునీత మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా లక్షణాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. "రెటినోబ్లాస్టోమా లక్షణాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువత తల్లిదండ్రులకు అవగాహన చాలా ముఖ్యం అన్నారు. పిల్లల కంటిలో తెల్లని ప్రతిబింబం కనిపించిన వెంటనే, కంటి నిపుణుడితో పరీక్షించడం అవసరం అని, ముందస్తు గుర్తింపు మరియు చికిత్స పిల్లల ప్రాణాన్ని, కళ్ళని, కంటి దృష్టిని కాపాడగలదు" అని అన్నారు.

విశాఖపట్నంలోని జిఎమ్ఆర్ వరలక్ష్మి క్యాంపస్ ముఖ్యస్థులైన డాక్టర్ వీరేంద్ర సచ్దేవ మాట్లాడుతూ రెటినోబ్లాస్టోమా లక్షణాల గురించిన అవగాహనను పెంచాలని అందరినీ కోరారు. వైటాథాన్‌లో పాల్గొనడం ద్వారా పొందిన అవగాహనను మన సన్నిహితులతో పంచుకుంటే, కేసులను ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా కంటి దృష్టినీ, ప్రాణాన్ని కాపాడడంలో పెద్ద మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందని అన్నారు.

వైటాథాన్ రన్ ద్వారా సేకరించిన నిధులను ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు రెటినోబ్లాస్టోమా చికిత్సను ఉచితంగా అందించడానికి మరియు భవిష్యత్ పరిశోధనకు ఉపయోగిస్తారు. ఈ సంవత్సరం, 450 మందికి పైగా ఔత్సాహిక భాగస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

